ప్రజాశక్తి

శనివారం 3 డిసెంబరు 2022 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా



ఇడి దాడి

వార్త మెయిన్ పేజీలో

ఇడి అధికారులు సోదాలు నిర్వహిస్తున్న అక్కినేని ఉమెన్స్ హాస్పిటల్; అంతర్‌చిత్రాల్లో....అక్కినేని మణి, ఆస్పత్రిలోకి ఎవరూ లోనికి రాకుండా చూస్తున్న సెక్యూరిటీ సిబ్బంది

విమానాశ్రయంలో విస్తృత భద్రతా ఏర్పాట్లు

రాష్ట్రపతి పర్యటననేపథ్యంలో కలెక్టర్ వెల్లడి

ప్రజాశక్తి - గన్నవరం : రాష్ట్రపతి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ఈనెల 4న రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో విమానాశ్రయంలో ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టర్ సమీక్షించారు. ఆరోజు ఉదయం 10.15 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని చెప్పారు. గ్రీన్ రూమ్లో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలుసూచనలు చేశారు. ప్రోటోకాల్ నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. కృష్ణాజిల్లా ఎస్‌పి పి.జాషువా మాట్లాడుతూ రాష్ట్రపతి మొదటిసారిగా జిల్లాకు వస్తున్నారని చెప్పారు. గాడ్ ఆఫ్ హానర్, నేషనల్ యాంతం, పోలీస్ బ్యాండ్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగం ఒఎస్‌డి డి.శశిధర్ రెడ్డి (మిగతా 6లో)

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ బాషా, ఎస్‌పి జాషువా

వార్త మెయిన్ పేజీలో

విజయవాడ సమీపంటోని కానూరు వీఆర్ సిద్ధార్థ కళాశాలలో సందడి చేస్తున్న 'ముఖచిత్రం' సినిమా హీరో హీరోయిన్లు వికాస్, హీరోయిన్లు ఆయిష, ప్రియ

చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

'డీప్ ట్రస్ట్' వాటర్ ఫిల్టర్ల పంపిణీలో కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని, చిన్నారులకు రక్షిత మంచినీటికై "డీప్ ట్రస్ట్" సంస్థ వాటర్ ఫిల్టర్‌లు అందించేందుకు ముందుకురావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. "డీప్ ట్రస్ట్" సంస్థ బహూకరించిన లైఫ్ స్ట్రా వాటర్ ఫిల్టర్‌లను శుక్రవారం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకునేలా (మిగతా 6లో)

అక్రమ లే అవుట్లు

- సిఆర్‌డిఏ అనుమతులు రాకముందే ప్లాట్ల విక్రయాలు
- ప్రీ లాంచింగ్ ఆఫర్ పేరుతో ముందస్తు వసూళ్లు
- నగదు, గూగుల్, ఫోన్ పే చెల్లింపులకే అవకాశం
- కాసుల మత్తులో అధికార యంత్రాంగం

కంకిపాడు ప్రాంతంలో అక్రమంగా వేసిన లేఅవుట్

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

కొన్ని స్థిరాస్తి వ్యాపార సంస్థలు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోవడం లేదు. అక్రమ లే అవుట్లు ఏర్పాటు చేస్తున్నాయి. పట్టణాభివృద్ధి సంస్థల నుంచి అనుమతులు రాకముందే ప్రీ లాంచింగ్ పేరుతో వినియోగదారుల నుంచి లక్షలాది రూపాయలు ముందస్తుగా వసూలు చేస్తున్నాయి. ఈనేపథ్యంలో అక్రమ లేఅవుట్లను నియంత్రించాల్సిన రెవెన్యూ అధికారులు కాసుల మత్తులో జోగుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

బందరు పోర్టు నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. మచిలీపట్నం-విజయవాడ రోడ్డును ఆరు వరసలకు విస్తరించేందుకు, విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రణాళికలు రూపొందుతున్నాయి. ఈ నేపథ్యంలో కంకిపాడు, పెనమలూరు మండలాల్లోని పలు గ్రామాల్లో రియల్ ఎస్టేట్ ప్లాట్లకు డిమాండ్ పెరిగింది. విజయవాడకు 20 కిలోమీటర్లలోపు ఉన్న పోరంకి, గంగూరు, ఈడ్పుగల్లు, కంకిపాడు, పొద్దుటూరు, నెప్పల్లి, ఆకునూరు, గంగూరు, దావులూరు తదితర గ్రామాల్లోని వ్యవసాయ భూముల్లో భారీ లే అవుట్లు వెలిశాయి. ఏడాదిన్నరకాలంలో 300 ఎకరాల్లో లే అవుట్లు ఏర్పాటయ్యాయి. వ్యవసాయ భూముల్లో లే అవుట్లు వేసే ముందుగానే రెవెన్యూ శాఖకు నిర్దేశించిన మొత్తంలో నాళాఫీజు చెల్లించి భూ వర్గీకరణలో నివాసయోగ్యమైన భూమిగా మార్పు చేయాలి. ఆ తర్వాత లే అవుట్ అప్రూవల్‌కు ఏపి సిఆర్‌డిఏకు ఫైల్ దరఖాస్తు చేయాలి. రోడ్లు, డ్రయిన్, తాగునీరు సదుపాయాలు తదితర సామూహిక అవసరాలకు వదలాల్సిన విస్తీర్ణం లే అవుట్లో 10 శాతం వదలాలి. ఇవన్నీ పరిశీలించిన తర్వాత సిఆర్‌డిఏ లే అవుట్ ప్లాన్ నంబర్‌ను కేటాయిస్తుంది. దీని ఆధారంగానే ప్లాట్ అమ్మకాలపై స్థిరాస్తి వ్యాపార సంస్థల వారు వినియోగదారులతో ఒప్పందం కుదుర్చుకోవాలి. ఎల్‌పి నెంబరు రాకముందే ప్లాట్లను అమ్మకాలకు పెడుతున్నాయి. తాజాగా కంకిపాడు గాయత్రీ విహార్ విల్లాస్ సమీపంలో స్థిరాస్తి వ్యాపార సంస్థ ఎటువంటి అనుమతులూ లేకుండానే 20 ఎకరాల్లో లే అవుట్ ఏర్పాటు చేసింది. ప్లాట్ల కేటాయింపులకు ప్రీ లాంచ్‌బుకింగ్ ఏర్పాటు చేసింది. గజం రూ.15,999గా నిర్ణయించి టోకెన్ అమౌంట్‌గా 167 గజాల ప్లాటు బుకింగ్‌కు లక్షల రూపాయలు ముందుగానే వసూలు చేస్తోంది. స్థిరాస్తి కంపెనీకి టాక్స్ చెల్లించకుండా అడ్డదారుల్లో ఈ మొత్తం వసూలు చేస్తోంది. వినియోగదారులు నేరుగా కంపెనీ ఖాతా సంఖ్యకు నగదు జమ చేయకుండా జాగ్రత్తలు తీసుకుంది. నగదు రూపంలోనూ, గూగుల్, ఫోన్ పే నంబర్ల ద్వారానే ప్రీ బుకింగ్ ఎమౌంట్‌ను (మిగతా 6లో)

శ్రద్ధాంజలి

కీ॥శే॥ సంకా రామకృష్ణ గారు

జననం : 09-06-1957 మరణం : 23-11-2022

ఆత్మీయ అనురాగాలతో, మంచితనంతో, సహనంతో మూర్తీభవించి ప్రేమానురాగాలకు రూపంగా నిలిచిన మీ మరణం మాకు తీరని లోటు... మా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచే నీకు ఇవే మా నివాళులు.

మిత్రబృందం రైతు సంఘం

ప్రజా నాట్యమండలి

నున్న - విజయవాడ రూరల్

తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.38 కోట్లు మంజూరు

ప్రజాశక్తి-ఏ కొండూరు : ఏ కొండూరు మండలానికి కృష్ణా జలాలను పైప్‌లైన్ ద్వారా సరఫరా చేసి ప్రతి ఇంటికి కృష్ణా జలాలను తాగునీరుగా అందించనున్నట్లు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి అన్నారు. శుక్రవారం మండలంలోని కుమ్మరి కుంట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఏకొండూరు మండల ప్రాంతంలో తాగునీటి సమస్య ఉందని, ఆ సమస్యకు నేటితో శాశ్వత పరిష్కారం లభించిందని ఆయన అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ఏ కొండూరు మండలానికి 38 కోట్లు మంజూరైనట్లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రభుత్వ ఉత్తర్వులు తీసుకువచ్చారని అన్నారు. ఈ ప్రాంతంలో కిడ్నీ వ్యాధి సమస్య గత ప్రభుత్వ హయాంలోనే తీవ్రంగా ఉండేదని, అప్పటిలో ఆ ప్రభుత్వం కిడ్నీ బాధితుల సమస్యలను గాలికి వదిలేసిందని ఆయన ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డయాలసిస్ చేయించుకుంటున్న వారికి పదివేల రూపాయలు పెన్షన్ అందజేస్తున్నామని, అత్యవసరంగా కష్ణా జలాలను అందించే ఉద్దేశంతో గిరిజన తండాల్లో ట్యాంకర్లు ఏర్పాటు చేసి తాగునీటిని అందిస్తున్నామని ఆయన తెలిపారు. కిడ్నీ రోగులకు కావలసిన మందులు కూడా ఏ కొండూరు పీహెచ్సీలో ఉన్నాయని, ఇకనుండి ఆ మందులు గ్రామాలలోని సచివాలయాల ద్వారా ఏఎన్ఎం వాలంటీర్ల ద్వారా రోగులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూసీ ఈఈ డిఆర్ఎల్ ప్రసాద్, డిఈ వి సత్యనారాయణ, ఏఈ సిహెచ్ లక్ష్మీ, గ్రామ సర్పంచ్ లావూరి గీతామహాలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ నాగి నర్సిరెడ్డి, ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, జెడ్పిటిసి భూక్య గనియ, గొల్లమండల పిఎసిఎస్ చైర్మన్ పాలెం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రక్షణనిధి

ఇంకా ప్రారంభంకాని పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : పెన్షన్ల పంపిణీలో సాంకేతిక లోపం తలెత్తడంతో ప్రతి నెల 1వ తేదీన అందజేసే పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఈ నెల 3న జరగనున్నట్లు ఇబ్రహీంపట్నం మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ నాయక్ తెలిపారు. రెగ్యులర్‌గా బ్యాంక్ ఐఎఫ్ఐసి కోడ్ మారడంతో నగదు బదిలీ చేసే ప్రక్రియలో సాంకేతిక లోపం ఏర్పడినట్లు ఆయన తెలియజేశారు. ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి మున్సిపాలిటీల పరిధి యందు సాంకేతిక సమస్య కారణంగా నవంబరు నెల వైఎస్ఆర్ ఫించను కానుక నగదు ప్రతి నెలలాగా 1న పంపిణీ చేయకపోవడంతో లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ భవానిపురంలో ఉన్న భవాని ఐలాండ్, బరం పార్క్‌లో పనిచేస్తున్న డైలీ వేజ్, మాన్ పవర్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నగర ప్రధాన కార్యదర్శి ఎం బాబూరావు కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం ఒక ప్రకటన విడుదలచేస్తూ... ఎపి టూరిజంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న డైలీవేజ్, మ్యాన్‌పవర్ కార్మికుల ఉద్యోగ భద్రత లేదన్నారు. వారి సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యాయని అన్నారు. ప్రతి నెల 1వ తేదీన జీతాలు ఇవ్వాలని నిబంధనలు ఉన్నా...వాటిని అధికారులు తుంగలో తొక్కుతున్నారని అన్నారు. ప్రతి నెలాఖరు చివరిలో కార్మికులకు వేతనాలు ఇస్తున్నందున వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నాయని అన్నారు. కొంతమంది అధికారుల స్వార్థ ప్రయోజనాలకు కార్మికులు బలవుతున్నారని ఆయన ఆరోపించారు.కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించుకోకుండా మానసికంగా వారిని వేధిస్తున్నారని, పై అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పటికైనా స్పందించి కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. టూరిజం అధికారులు కార్మికుల పట్ల వ్యవహరించే తీరును మార్చుకోవాలని కోరారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - మైలవరం : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మైలవరం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నలబోతుల దుర్గారావు నిర్మాణ కార్మికుల పని ప్రదేశాలలో కరపత్రాలను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరువూరు లేబర్ ఆఫీసు మూసివేసి ఉందని కనీసం లేబర్ గా గుర్తింపు కార్డులు తెచ్చుకోవడానికి కూడా నోచుకోలేని పరిస్థితిలో భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జీవో నెంబర్ 1214 రద్దుచేసి భవన నిర్మాణ కార్మికుల ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ట్రాక్టర్ బోల్తా

ప్రజాశక్తి - రెడ్డిగూడెం

రెడ్డిగూడెం మండల పరిధిలోని మైలవరం - విస్సన్నపేట ఆర్ అండ్ బీ రహదారి మద్దులపర్వ వద్ద మొక్కజొన్న లోడు ట్రాక్టర్ బోల్తా పడింది. రోడ్డు గోతుల మయంగా తయారవ్వడంతో ప్రయాణికులు, వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో బాదులతో ఉన్న లారీ బోల్తా పడింది. ఇప్పుడు ఈ ట్రాక్టర్ బోల్తా పడటంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు భయంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

వైఎస్ఎం స్కూల్ 36వ వార్షికోత్సవం

ప్రజాశక్తి - భవానీపురం

విజయవాడలో చిట్టినగర్ ప్రాంతంలో ముప్పై సంవత్సరాల క్రితం మొగ్గ తొడిగిన వై. శ్రీనివాసరావు మెమోరియల్ ఎయిడెడ్ స్కూలు నేటి వరకు వేలాదిమంది విద్యార్థులకు బంగారు బాట వేసిందని కొత్తపేట సి.ఐ సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం చిట్టినగర్‌లో గల విశ్వబ్రాహ్మణ కల్యాణ మండపంలో వైఎస్ఎమ్ స్కూల్ 36వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిఐ సుబ్రహ్మణ్యం పాల్గొని మాట్లాడుతూ 36 ఏళ్ల నుంచి అంచ లంచెలుగా ఎదిగి స్కూలు స్థాయికి చేరుకుందని, విద్య వ్యాపారమైన నేటి పరిస్థితుల్లో పేద, బడుగుల వర్గాలకు అందుబాటులో విద్యను అందించేందుకు కృషి చేస్తున్న స్కూలు నిర్వాహకులను ఆయన అభినందించారు. తొలుత కొత్తపేట సిఐ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్. వేణుగోపాల్, కరస్పాండెంట్ ఎస్.ఎస్. లత, స్కూల్ బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ సుబ్రహ్మణ్యం

ఉద్యోగ, కార్మికుల సంక్షేమం కోసం ప్రొగ్రెసివ్ ఫ్రంట్‌ను గెలిపించాలి

ప్రజాశక్తి-విజయవాడ : ఉద్యోగ, కార్మికుల హక్కుల పరిరక్షణ, సొసైటీ బ్యాంక్ అభివృద్ధిని కాపాడాలంటే సొసైటీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రొగ్రెసివ్ ఫ్రంట్‌ను అత్యధిక మెజార్టీతో తిరిగి గెలిపించాలని మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ (సిఐటియు) నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎం డేవిడ్, ఎస్ జ్యోతిబాస్ కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...ఆదివారం జరుగుతున్న మునిసిపల్ ఎంప్లాయీస్ కోఆప్‌రేటివ్ బ్యాంక్ ఎన్నికల్లో ప్రొగ్రెసివ్ ఫ్రంట్ తరుపున పోటీ చేస్తున్న 11 మంది అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు, ఎఐటియుసి, యుటిఎఫ్, ఎస్‌టియు, ఇతర ఉద్యోగ, కార్మిక సంఘాలు బలపరుస్తున్న ప్రొగ్రెసివ్ ఫ్రంట్ విజయం తథ్యమని అన్నారు. గత ఐదేళ్లలో బ్యాంక్ అభివృద్ధికి, కార్మిక, ఉద్యోగులకు లోను సదుపాయం ప్రతిఒక్కరికీ విరివిగా కల్పించడం జరిగిందన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఈ ప్యానల్ సొసైటీ అభివృద్ధికి, ఉద్యోగ, కార్మికులకు రుణ సదుపాయం కల్పించడం, డివిడెండ్లు దగ్గర నుంచి అన్ని రకాలుగా ఉద్యోగ, కార్మికులకు ఉపయోగపడే రీతిలో సొసైటీని అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 1536 మంది ఓటర్లు ప్రతి ఒక్కరూ పోలింగ్‌లో పాల్గొని తిరిగి ప్రొగ్రెసివ్ ఫ్రంట్‌ను గెలిపించాలని కోరారు.

'జయహో బిసి మహాసభ'ను జయప్రదం చేయండి : వెలంపల్లి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జయహో బీసీ మహా సభను జయప్రదం చేయాలని బీసీలకు మాజీ మంత్రి ,ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక భవానీపురంలో గల ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జయహో బీసీ మహాసభ పోస్టర్‌ను వెలంపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల7వ తేదీన విజయవాడలో జరగనున్న జయహో బిసి మహాసభ 84 వేల మంది బిసి నాయకులతో నిర్వహిస్తున్నామని తెలిపారు. వైఎస్ జగన్ సిఎం అయినప్పటి నుంచి రాష్ట్రంలో చక్కటి పాలన అందిస్తున్నారన్నారు. చంద్రబాబు బిసిలను, ఎస్సి, ఎస్టి, మైనార్టీలను ఓటు బ్యాంకుగా వాడుకుని వదిలేశారన్నారు. బిసిలను పరిపాలనలో భాగస్వామ్యం చేసిన వ్యక్తి సిఎం జగన్ అని కొనియాడారు. ఎన్టీఆర్ జిల్లాలో బిసి పదవుల హోదాల్లో ఉన్నవారందరూ తప్పనిసరిగా మహాసభకు రావాలని కోరారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రుహుల్లా, తూర్పు నియోజకవర్గ ఇంచార్జి దేవినేని అవినాష్, దుర్గగుడి మాజీ చైర్మన్ పైలా సోమినాయుడు పాల్గొన్నారు.

రూ.52 లక్షలతో అదనపు గదుల నిర్మాణం

ప్రజాశక్తి-ఏ కొండూరు

ఏ కొండూరులోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో నాడు-నేడు కార్యక్రమం ద్వారా మంజూరైన 52 లక్షలతో నిర్మించనున్న అదనపు గదులకు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిలిగడ్డ రక్షణ భూమి పూజ శుక్రావరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అయన అన్నారు. సర్పంచ్ వేంపాటి రజిని, పాలెం ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు జడ్పిటిసి భూక్య గన్యా పాలెం, ఆంజనేయులు, నరెడ్ల వీరారెడ్డి పాల్గొన్నారు

మాజీ సర్పంచ్ మృతికి నివాళి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని గండ్రాయి గ్రామంలో మాజీ సర్పంచ్ కనపర్తి చిన్న శేషగిరి రావు గత నెల 30 న మరణించారు. విజయవాడ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురాం శుక్రవారం గాండ్రాయి గ్రామానికి వెళ్లి శేషగిరిరావు చిత్రపటం పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకష్ణ, చిట్టూరి సాయి, చిట్టూరి నరసింహారావు, నెట్టెం హనుమంతరావు, దమ్మలపాటి రాధాకష్ణ, షేక్ మొహమ్మద్, బుడ్డి నరసింహారావు, రావూరి నాగేశ్వరావు, అన్నేపాక కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

'ఇదేం ఖర్మ' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడరూరల్ : విజయవాడ రూరల్ మండలంలోని నున్న గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెదేపా నాయకులు గ్రామంలోని ఏడవ వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకొని ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, మచిలీపట్నం పార్లమెంటు ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి బాబురావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దండు సుబ్రహ్మణ్యం రాజు, మండల పార్టీ అధ్యక్షులు గొడ్డల్ల చిన్న రామారావు, కలకోటి శ్రీనివాసరావు రెడ్డి, మాదు శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కంచికచర్ల :** ముఖ్యమంత్రివైయస్ జగన్ పాలనలో ప్రజలు ఇదేం ఖర్మ రాష్ట్రానికి అని ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాలసౌమ్య అన్నారు. కంచికచర్ల మండలం గొట్టుముక్కల లో శుక్రవారం ఆమె ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్లు ఆవిష్కరించి, ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. . ఒక్కసారి ఒక్కసారి అంటూ జగన్ ఓట్లువేయించుకొని గెలిచిన తర్వాత ప్రజలను నట్టేట ముంచారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోగంటిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజకుమార్, ఉప సర్పంచ్ గోగినేనిఅమర్నాథ్, టిడిపి నాయకులు బండ్లమూడి గోవర్ధన్ రావు, చాగంటి సీతారామయ్య, గొర్రెపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో శుక్రవారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల కాలంలో నిత్యవసర సరుకుల ధరలు పెరగటం, ఆర్టీసీ చార్జీలు పెంపు, గ్యాస్ ధరలు పెరగటం, ప్రత్యేకంగా యువతకు ఉపాధి కరువైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, దర్శి నరసింహారావు, గుమ్మ మధు గుండు కిషోర్, గుడారు నాగార్జున, గుమ్మ వెంకటేష్,పసుపులేటి శ్రీనివాసరావు, కసుకుర్తి శ్రీనివాసరావు, కారుపాటి డేవిడ్, కరిసే రవి, కాశినేడు బుచ్చిబాబు, కరిసే సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
శనివారం 3 డిసెంబర్ 2022

లయన్స్ ప్రతినిధి ప్రసాద్ మృతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండల కేంద్రమైన గుడ్లవల్లేరుకు చెందిన గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ ఇఎస్ఆర్ ప్రసాద్ శుక్రవారం సాయంత్రం అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులు కార్నియాను

డొనేషన్ చేశారు. విజయవాడ ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్ వారు ప్రసాద్ నివాసానికి చేరుకుని కార్నియాను తొలగించి తీసుకెళ్లారు. పి. రవికుమార్, వై పి సి ప్రసాద్, వి సుబ్బారావు చౌదరి, ఎస్ ఆదినారాయణ, శ్రీరామూర్తి, జే. మోహనరావు, పరందామయ్య పలువురు ప్రముఖులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు. లయన్స్ క్లబ్‌కు ప్రసాద్ అందించిన సేవలను కొనియాడారు.

పెడన కాంగ్రెస్ అధ్యక్షుడిగా మోదుగమూడి

ప్రజాశక్తి-పెడన

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మోదుగమూడి ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు లాం తాంతియా కుమారి శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. మండల పరిధిలోని ఎస్వీ పల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా కొనసాగుతున్నారు. నియామకం పట్ల ఆ పార్టీ నాయకులు సుధాకర రావు ఆకురాతి జనార్దన్ రావు, యక్కల నాగేశ్వరరావు, చొడవరపు అప్పారావు, ఇల్లూరి లీలా కృష్ణ, కొల్లూరి నాగభూషణం, పడమట బాబి తదితరులు హర్షం ప్రకటించారు.

నాటు సారా ఆరోగ్యానికి హానికరం

ప్రజాశక్తి-చల్లపల్లి

నాటుసారా సేవనం ఆరోగ్యానికి హానికరమని ఎస్ఈబీ మొవ్వ ఎస్ఐ గారవల్లి వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం చల్లపల్లి మండలం ఆముదార్లంకలో ఎస్ఈబీ శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన ప్రచారం నిర్వహించారు. మత్తు పదార్థాలు సేకరించటం వల్ల అనారోగ్యం పాలవటమే కాకుండా మరణదశకు చేరుకుంటారని వివరించారు. నాటుసారా తయారీ, విక్రయాల సమాచారం 944 090 2446 నెంబరుకు అందచేయాలని సూచించారు. నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడితే పీడీ యాక్ట్, గ్రామ బహిష్కరణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామాలలో నాటు సారా తయారు చేసిన విక్రయించిన సమాచారం అందించాలని గ్రామస్తులకు సూచించారు. సమాచారం ఇచ్చిన వారిని గోప్యంగా ఉంచుతామని వివరించారు

రహదారి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఘంటసాల

మండల పరిధిలోని కొడాలి - శ్రీకాకుళం అడ్డ రోడ్డు నుంచి తెలుగురావుపాలెం ఎస్సీ కాలనీకి వెళ్లే సీసీ రహదారి అధ్వాన్నస్థితికి చేరుకోగా, నూతన రహదారి నిర్మాణ పనులను సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు - ఎస్తేరమ్మ దంపతులు శుక్రవారం ప్రారంభించారు. ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన నిధులు రూ.17 లక్షలు, మండల పరిషత్ నిధులు రూ.2.50 లక్షలతో 340 మీటర్ల పొడవునా రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. తొలుత ఫాస్టర్ ఎర్రగుండ ప్రసాద్ రహదారి నిర్మాణ పనుల సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, పంచాయతీ రాజ్ ఏఈ నాగేశ్వరరావు, అటెండర్ వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంయు గేట్ మీటింగ్

ప్రజాశక్తి-అవనిగడ్డ

నేషనల్ మజ్దూర్ యూనియన్ విజయవాడ జోనల్ కమిటీ పిలుపుమేరకు రెండోరోజు అవనిగడ్డ ఆర్టీసీ డిపో ఎదుట గేట్ మీటింగ్ నిర్వహించారు. జోనల్ పరిధిలోని డిపోల్లో సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలపై రీజినల్ సహాయ కార్యదర్శి ఎస్ వి నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి ఆళ్ళ కుమార్, గ్యారేజీ కార్యదర్శి పసుపులేటి శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు

సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు : జోగి

ప్రజాశక్తి-గూడూరు

ప్రతి ఇంటి సంక్షేమం కోసం నిత్యం శ్రమిస్తున్న సిఎం వైఎస్ జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ అన్నారు. గూడూరు మండలం లేళ్ళగరువు సచివాలయం పరిధిలోని కల్పటం, లేళ్ళగరువు గ్రామాల్లో శుక్రవారం ఆయన గడప గడపకు మన

మంత్రి జోగి రమేష్‌ను అభినందిస్తున్న వైసిపి నాయకులు

ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంతకంతో కూడిన కరపత్రాన్ని లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల తమకు ఎలాంటి లోటు లేదని, సంతోషంగా ఉన్నామన్నారు. డ్రైనేజీలు, రోడ్లు నిర్మించాలని గ్రామస్తులు మంత్రిని కోరగా, సచివాలయం, నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులతో తప్పకుండా నిర్మిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. లేళ్ళగరువు గ్రామంలో ఇంటింటిని సందర్శించే క్రమంలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్‌ను సందర్శించి అందుతున్న సేవలపై వైద్య సిబ్బందిని మంత్రి ఆరా తీశారు. సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎంపిపి సంగా మధుసూదన రావు, గూడూరు జెడ్పీటీసీ వేముల సురేష్ వెంకట రంగబాబు, కల్పటం, లేళ్లగరువుల సర్పంచులు ఐనాల శ్రీనివాసరావు, నరహరిశెట్టి మానస, గూడూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల కష్ణారావు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, ఎంపీటీసీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, ఆర్బీకే చైర్మన్ పర్ణం మహాలక్ష్మి నాయుడు, పిఎసిఎస్ చైర్మన్ రాయపురెడ్డి శ్రీనివాసరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్రెపర్తి రవికుమార్, నాగబాబు, పెడన ఇంచార్జ్, గూడూరు మండల ఎంపీడీవో డి. సుబ్బారావు, వీఆర్వో మౌనిక, తహసీల్దార్ బి.వి ప్రసాద్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

యనమలకుదురు వంతెన నిర్మించే వరకూ పోరాటం

రౌండ్‌టేబుల్‌లో ఐక్యవేదిక నిర్ణయం : 9, 10 తేదీల్లో నిరాహార దీక్షలు

ప్రజాశక్తి- పెనమలూరు

దశాబ్దాలుగా యనమలకుదురు లాకుల వంతెన సమీపంలో బందరు కాల్వపై అసంపూర్తిగా నిలిచిపోయిన వంతెన నిర్మాణంపై వంతెన సాధన ఐక్యవేదిక కమిటీ సీరియస్‌గా స్పందించింది. శు

సమావేశంలో మాట్లాడుతున్న ఐక్య వేదిక నాయకులు

క్రవారం యనమలకుదురు డొంకరోడ్డులోని పార్థసారథి కళ్యాణ మండప ఆవరణలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి వంతెన నిర్మాణాన్ని ఎలా సాధించాలని అనే విషయంపై సుదీర్ఘమైన చర్చలు జరిపారు. మూడు ప్రభుత్వాలు మారినా వంతెన పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన నిలిచిపోవడంతో రాజకీయ పార్టీలకతీతంగా వంతెన సాధన ఐక్య వేదిక సాధన కమిటీని ఏర్పాటు చేసి అధికారుల మెడలు వంచి ఎలాగైనా వంతెనను నిర్మించే విధంగా పోరాటం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ నెల 9వ తేదీ నుండి 48 గంటల పాటు వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శిలాఫలకం వద్ద నిరాహార దీక్ష చేయాలని కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం దిగి వచ్చి వంతెన నిర్మిస్తామని హామీ ఇచ్చే వరకు నిరాహార దీక్షలు కొనసాగించాలని నిర్ణయం తీసుకుంటున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ షేక్ ఖాసీం, మోతుకూరి అరుణ్ కుమార్, యు. త్రిమూర్తులు, వివిధ పార్టీలకు చెందిన నేతలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులపై దృష్టి పెట్టాలి : డిపిఒ

గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి పంచాయతీ ఏరియాలో పారిశుద్ధ్య పనులపై దష్టి పెట్టాలని డిపిఒ నాగేశ్వర్ నాయక్ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని కేసరపల్లి ఏరియాలో ఆయన పర్యటించారు. ఈ నెల 4వ తేదీన రాష్ట్రపతి రాకను పురస్కరించుకొని కేసరపల్లి పంచాయతీ పరిధిలో జాతీయ రహదారి వెంబడి పరిశుభ్రంగా ఉంచాలని, డ్రైనేజీ సమస్య లేకుండా చూడాలని, పిచ్చి మొక్కలు, ముళ్లపొదలను తొలగించాలని చెప్పారు. వెటర్నరీ కళాశాల ప్రహరీ గోడ పక్కనే ఉన్న పిచ్చి, ముళ్ళపదలను నరికి శుభ్రం చేయించే పనులను చూశారు. రోడ్డుపై సున్నం చల్లించాలని చెప్పారు. రాష్ట్రపతి వచ్చి వెళ్లే వరకు జాగ్రత్తగా ఉండాలని అధికారులకు సూచించారు. ఎంపీడీవో వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి మల్లి మౌనిక, ఇతర పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జల్ జీవన్ మిషన్ పనులకు శ్రీకారం

ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని చినకళ్ళేపల్లి గ్రామంలో రూ.46.70 లక్షల నిధులతో ఇంటింటికి కుళాయి ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన జల జీవన్ మిషన్ పనులకు అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు శుక్రవారం శ్రీకారం చుట్టారు. తొలుత శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జల్ జీవన్ మిషన్ పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం 50, కేంద్ర ప్రభుత్వం 50 శాతం నిధులతో మొత్తం 350 కుళాయిలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, జెడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, వైసిపి మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావ్, వైస్ ఎంపీపీ నాగేంద్రబాబు, గ్రామ సర్పంచ్ గుత్తికొండ రామారావు, వైసిపి నేతలు చిట్టూరి రమేష్, కుంపటి శరత్ బాబు, గ్రామ ప్రముఖులు గుత్తికొండ సుబ్బారావు, పిచ్చేశ్వరరావు, వెలివెల వెంకటేశ్వరరావు, తహసీల్దార్ బి.రామానాయక్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ ప్రకాష్, ఏఈ బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

నాబార్డ్ నిధులతో రోడ్ల అభివృద్ధి : ఎంపి

పమిడిముక్కల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతోపాటుగా నాబార్డు నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి అన్నారు. పమిడిముక్కల మండలంలోని మంటాడ గ్రామంలో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆయన పర్యటించి వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నాబార్డ్ నిధుల ద్వారా మంటాడ గ్రామాన్ని మోడల్ గ్రామంగా తయారు చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎంపి బాలశౌరి, ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్న పథకాలు అన్ని తరగతుల ప్రజలకు ఎంతగానో మేలు చేకూరుస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మంటాడ గ్రామ సర్పంచ్ నందమూరి వీరమ్మ, ఎంపీటీసీ మేరుగు లక్ష్మి, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు, కోడిబోయిన కోటేశ్వరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపి బాలశౌరి

పల్లోటి విద్యార్థులకు ఎన్‌సిసి శిక్షణ

పెడన : స్థానిక పెడన పట్టణ పల్లోటి స్కూలులో గత నాలుగు సంవత్సరాలుగా (2018-19-2019-20, 2020-21, 2021-22-2022-23)లో మచిలీపట్నం చిలకలపూడి లోని 16 ఆంధ్ర బెటాలియన్ ఆధ్వర్యంలో పల్లోటి స్కూలులో ఎన్‌సిసి శిక్షణ ఇస్తున్నారు. ఈ సంవత్సరం కూడా యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ డిస్ట్రిక్ట్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో గత నెల 20నుండి 27 వరకు నిర్వహించారు. పలు అంశాలపై శిక్షణ ఇచ్చామని పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ జ్యోతి రెడ్డి తెలిపారు. ప్రత్యేకంగా ఆర్మీ జవాన్లు (సాబ్)ల ద్వారా రైఫిల్ (గన్) షూటింగ్‌లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. సర్టిఫికెట్లు కూడా ప్రధానం చేశారు. ఫాదర్ జోజి రెడ్డి శిక్షణ పూర్తి చేసుకున్న ఎన్‌సిసి విద్యార్థులను అభినందించారు.

బౌద్ధ మ్యూజియం సందర్శన

ప్రజాశక్తి-ఘంటసాల

అభ్యుదయ కవితా పితామహుడుగా గురజాడ అప్పారావు మనుమరాలి భర్త డాక్టర్ కొవ్వలి గోపాలకృష్ణ (యూఎస్ఏ) శుక్రవారం ఘంటసాల గ్రామంలోని బౌద్ధ మ్యూజియం, బౌద్ధ స్తూపం, శ్రీ జలధీశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఆయన అమెరికాలో టెక్సాస్ లో కాన్సర్ సైంటిస్ట్‌గా వున్నారు. కవితలు రాయడం ఆయన ప్రవృత్తి. ఈ సందర్భంగా కొవ్వలి గోపాలకృష్ణ మాట్లాడుతూ బుద్ధిజం భారత దేశం నుండి బలవంతంగా తరిమి వేయడం దురదృష్టకరమన్నారు. కృష్ణాజిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మెన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ వివరించారు.జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ (రాజా) అతిథిని సన్మానించారు. దేవాలయ అర్చకులు కృష్ణకిశోర్ శేషవస్త్రం ఇచ్చి ఆశీర్వదించారు. మ్యూజియం గణేష్ తదితరులు పాల్గొన్నారు. తొలుత ఆయనశ్రీకాకుళంలోని శ్రీకాకుళేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకాకుళం పీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకట్రామ్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదు : రావి

గుడివాడ : మాజీ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని)కి దమ్ముంటే గుడివాడలో మున్సిపల్ ఎన్నికలను పెట్టాలని మాజీ ఎమ్మెల్యే రావి వెకంటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం 7వ వార్డు కొత్తపేటలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమాన్ని టిడిపి వార్డు పెద్దలు ఏడుకొండలు, అర్వేపల్లి పాండుల ఆధ్వర్యంలో నిర్వహించి వార్డు సమస్యలను రావి అడిగి తెలసుకున్నారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ 7వ వార్డు సమస్యలను మాజీ మంత్రి కొడాలి నానికి తెలిపామన్నారు. టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సాయి, టిడిపి పట్టణాధ్యక్షులు దింట్యాల రాంబాబు, నాయకులు గోవాడ శివ, గోకవరపు సునీల్, ముళ్ళపూడి రమేష్, కంచర్ల సుధాకర్, అల్లాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై హింసకు వ్యతిరేకంగా ప్రచారం

● యుసిడి పిఒ శకుంతల పిలుపు

ప్రజాశక్తి-విజయవాడ

మహిళల అభ్యున్నతి కోసం తీసుకొచ్చిన చట్టాలపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని నగరపాలక సంస్థ యుసిడి ప్రాజెక్టు ఆఫీసర్ కె శకుంతల అన్నారు. "అంతర్జాతీయంగా మహిళలపై జరుగుతున్న హింసను అంతమొందించాలని" అనే అంశంపై యుసిడి విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా శకుంతల మాట్లాడుతూ... మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు తీసుకొచ్చిన చట్టాలు, వాటి అమలు తీరుపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత యుజిడి విభాగంలోని అధికారులు, ఉద్యోగులపై ఉందన్నారు. స్త్రీ-పురుష సమానత్వంపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఇద్దరికీ సమాన విద్య కల్పించాలన్నారు. సమాజంలో మహిళల పట్ల గౌరవభావంతో ప్రతి పురుషుడు మెలిగే విధంగా అవగాహన పెంచాలన్నారు. మహిళల కోసం తీసుకొచ్చిన గృహ హింస, బాల్య వివాహాలు తదితర చట్టాల గురించి విస్తృతంగా ప్రచారం నిర్వహిం చాలన్నారు. బాల్య వివాహాలు వాటి వల్ల నష్టాలు, ఇబ్బందులపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. మహిళలు ఎదుర్కొం టున్న వివిధ సమస్యలను వార్డు సచివాలయ మహిళా పోలీసులు తమ దృష్టికి తీసుకురావాలని, ఆ దిశగా పరిష్కరిం చడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మహిళలపై హింస లేకుండా ప్రజల్లో అవగాహన పెంచాలని అధికారులను కోరారు. వివిధ ప్రచార రూపాల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలను నిర్వహించి, మహిళల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ నిలవాలని, ఆదిశగా నగరపాలక సంస్థ కూడా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ మంగళమ్మ, పొదుపుసంఘాల సభ్యులు, ఎస్ఎల్ఎఫ్, టి ఎల్ఎఫ్, యుసిడి సభ్యులు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న శకుంతల

పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లు

ప్రజాశక్తి - భవానీపురం : పేద ప్రజల ఆకలి తీర్చడం కోసమే అన్న క్యాంటీన్‌లను నిర్వహి స్తున్నట్లు తెలుగు దేశం నాయకులు నాగుల్‌మీరా అన్నారు. తెలుగుదేశం నాయకులు కేశినేని శివనాథ్, బుద్దా వెంకన్న, నాగుల్‌మీరా ఆధ్వర్యంలో నడుస్తున్న మొబైల్ అన్న క్యాంటీన్ శుక్రవారం 44వ డివిజన్ నాలుగు స్తంభాల సెంటర్‌లో రేగళ్ల లక్ష్మణరావు పర్యవేక్షణలో నిర్వహించారు. తెలుగుదేశం మైనార్టీ నాయకులు నాగుల్ మీరా, యువ నాయకులు కాంద్రేగుల రవీంద్ర చేతుల మీద పేదలకు ఉచితంగా భోజనం అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సాదరబోయిన ఏడుకొండలు, ప్రసన్న లక్ష్మి వల్లభనేని, తుపాకుల రమణమ్మ, కొల్లి శారద, పితాని పద్మ, కొట్టేటి హనుమంతరావు, నాగోతి రామారావు, గుర్రం కొండ, ఆదిత్య కిరణ్, రవి, పేరం సత్యనారాయణ, చిట్టి, రేగళ్ల వెంకట్రావు, ఈగల సాంబ, లింగాల, సగురుపిళ్ల రమేష్ , సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థలో బ్లడ్ గ్రూప్ నిర్ధారణ శిబిరం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : పర్వతలేని బ్రహ్మయ్య సిద్దార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్, జంతు శాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో బ్లడ్ గ్రూప్ నిర్ధారణా పరీక్షా శిబిరం నిర్వహిం చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలియజేశారు. డిగ్రీ ప్రథమ సంవత్సరంలో తమ కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థినీ విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ నిర్ధారించుటకు బీఎస్సీ తతీయ సంవత్సరం విద్యార్థులు రక్త పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ వేమూరి బాబురావు తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థుల బ్లడ్ గ్రూపుల సమాచారాన్ని కంప్యూటర్ లో నిక్షిప్తం చేసి భవిష్యత్తులో ఎవరైనా రోగులకు శస్త్ర చికిత్స సమయంలో అవసరాన్ని బట్టి రక్తదానం చేయుటకు ఎన్ఎస్ఎస్ యూనిట్ల ద్వారా సహకారం అందిస్తామని జంతు శాస్త్ర విభాగాధిపతి చుండి వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ ప్రథమ సంవత్సరం వివిధ కోర్సులలో ప్రవేశం పొందిన 1100 మంది విద్యార్థినీ విద్యార్థులకు బ్లడ్ గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి. సుభాకర్, డి శ్రీనివాసరెడ్డి, వక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పువ్వాడ శ్రీనివాసరావు, అధ్యాపకులు డాక్టర్ ఏ. సాంబా నాయక్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారులి

కబడ్డీ పోటీల విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడి యంలో ఈ నెల 1 న జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో జగ్గయ్యపేట నియోజక వర్గం కబడ్డీ జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులు గోలి శిరీష, కోమరగిరి రమ్య, గుగులోతు ఉష, భూక్య భారతి లను శుక్రవారం మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ వారిని భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని అభినందించారు.

చందాపురం సచివాలయం తనిఖీ

ప్రజాశక్తి-నందిగామ

జిల్లా స్థాయి జిఎస్ డబ్ల్యుఎస్ డిపార్ట్మెంట్ అధికారి కొడాలి అనురాధ శుక్రవారం నందిగామ మండలము చందాపురం సచివాలయము ఆకస్మికముగా తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యోగులు పనితీరు, అటెండన్స్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్ మరియు అన్ని సర్విస్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి కారుమూరి దంపతులు

ప్రజాశక్తి - వన్‌టౌన్

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనార్థం రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు దంపతులు శుక్రవారం శ్రీ అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

దుర్గమ్మను దర్శించుకున్న సిఎస్ జవహర్ రెడ్డి

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దరర్శనార్థం శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డి ఆలయానికి విచ్చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ళ భ్రమరాంబ ఆలయ మర్యాదలతో కె.ఎస్. జవహర్‌రెడ్డికి స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి ఆలయ ప్రధానార్చకులు, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ కార్యనిర్వహణాధికారి వారు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

విద్యుత్ స్తంభాన్ని మార్చాలి : సిపిఎం

ప్రజాశక్తి - వన్‌టౌన్

పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు క్వారీ కొండ ప్రాంతంలో విద్యుత్ స్తంభం ఒరిగి పడే విధంగా ప్రమాదకరంగా ఉంది. శుక్రవారం స్థానిక కార్పొరేటర్ బోయి సత్యబాబు పడిపోవటానికి సిద్ధంగా వున్న విద్యుత్ స్తంభాన్ని పరిశీలించి, సంబంధిత ఎలక్ట్రిసిటీ అధికారులకు తెలియజేశారు. కొండ ప్రాంతంలో కింద ప్రాంతంలో నివసించే ప్రజలు భయాందోళన చెందుతున్నారుని, కావున యుద్ధ ప్రాతిపదికన ఈ విద్యుత్ స్తంభాన్ని వెంటనే తొలగించి, కొత్త విత్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని సిపిఎం ఫ్లోర్ లీడర్, 50డివిజన్ కార్పొరేటర్ బి సత్యబాబు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు పి రాజు, బాలు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

స్తంభాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ బోయి సత్యబాబు

ఆర్‌టిసి లక్కీడిప్ విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం డిపో నందు ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గిఫ్ట్ స్కీమ్ ప్రకటించారు. శుక్రవారం డిపో నిర్వహించిన లక్కీడిప్‌లో విజేతలకు బహుమతులు డిపో మేనేజర్ అందజేశారు. బహుమతులు పొందిన వారిలో 144 మెట్రో 188 మెట్రో 305 మోగులూరు జమలాపురం రూట్ నందు తిరిగే సర్వీసులలో లక్కీడ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా టి తన్వి పి తిరుపతి రాజేంద్రప్రసాద్ కె నరసింహరావు తులసీలు ఉన్నారని తెలిపారు. ప్రజలంద రూ కూడా ఆర్టీసిని ఆదరించి ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి బహుమతులు పొందాలని మేనేజర్ కోరారు.

టిడ్కో ఇళ్ల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ దోనేపుడి శంకర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని టిడ్కో ఇళ్లను శుక్రవారం దోనేపూడి శంకర్ బందం పరిశీలన చేసింది. ఈ సందర్భంగా దోనేపూడి శంకర్ మాట్లాడుతూ టిడ్కో ఇళ్ళ విషయంలో లబ్ధిదారులను రాష్ట్ర ప్రభుత్వం మభ్య పెడుతుందని, జగ్గయ్యపేటలో సుమారుగా 3245 టిట్కో గహాలు 80 శాతం నిర్మాణం పూర్తయినప్పటికీ లబ్ధిదారులకు కేటాయించ కపోవడం దారుణమన్నారు. ఇళ్లను లబ్ధిదారు లకు కేటాయించాలని కోరుతూ ఈ నెల 9 న జగ్గయ్యపేటలో నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహిస్తామన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లంకా గోవిందరాజులు, పేయ్యల పథ్వి పాల్గొన్నారు.

అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్ సమర్పణ

ప్రజాశక్తి-విజయవాడ

మతసామరస్యానికి ప్రతీక అయిన రాజస్థాన్ రాష్ట్రంలోని పుణ్యధామం అజ్మీర్ షరీఫ్ ఖాజా బాబా దర్గాకు రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు శుక్రవారం చాదర్ సమర్పించారు. వాంబే కాలనీలోని ఆస్థాన ఏ గరీబ్ నవాజ్ అజ్మీర్ షరీఫ్ ఖాజా బాబా ఆశ్రమం నిర్వాహకులు అజ్మీర్ యాత్రకు వెళుతున్న నేపథ్యంలో ఆశ్రమం పెద్దలకు ఆంధ్రప్రభ కాలనీలోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు చాదర్ ను అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలతో కలిసి సర్వ మానవాళి సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ.. ఖాజా బాబా ఆశ్రమం 7 వ వార్షికోత్సవ వేడుకలతో పాటు అజ్మీర్ షరీఫ్ ఉరుసు మహోత్సవాల పోస్టర్ ఆవిష్కరణకు ఆశ్రమ కమిటీ ప్రతినిధులు అజ్మీర్ వెళ్తుండటం సంతోషదాయకమన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం కషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. రాష్ట్ర ప్రజల క్షేమం, సెంట్రల్ నియోజకవర్గ ప్రగతి కోసం పవిత్ర అజ్మీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేయవలసిందిగా మత పెద్దలను కోరారు. అనంతరం మల్లాది విష్ణు గారిని మత పెద్దలు ఇస్లాం సంప్రదాయం ప్రకారం ఘనంగా సత్కరించారు. 60వ డివిజన్ వాంబే కాలనీ మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎండి ఇస్మాయిల్, షేక్ బాబు, అఫ్రోజ్, ముస్తఫా, షేర్ అలీ, షేక్ రహీం, జలీల్ ఖాన్, గౌస్, వైసీపీ నాయకులు బత్తుల దుర్గారావు, అలంపూరు విజయ్ కుమార్, దేవి రెడ్డి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చాదర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

వేగంగా విమానాశ్రయ ఫ్లైఓవర్ పనులు

ప్రజాశక్తి-గన్నవరం

జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మండలంలోని కేసరపల్లి నుంచి అంతర్జాతీయ విమానాశ్రయం వరకు చేపట్టిన ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండి (ఎన్‌హెచ్) సుమారు రూ.24 కోట్ల వ్యయంతో 1,400 మీటర్ల పొడవునా నాలుగు వరుసల క్రమంలో ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టింది. వంతెన నిర్మాణ టెండర్ దక్కించుకున్న కాంట్రాక్ట్ సంస్థ నెల రోజుల క్రితం పనులు ప్రారంభించింది. ముందుగా ఓవర్ నిర్మాణానికి అడ్డంకులు లేకుండా జాతీయ రహదారికి రెండు వైపులా సర్వీస్ రోడ్డు నిర్మాణం చేస్తున్నారు. ఇప్పటికే ఎయిర్‌పోర్టు సర్వీస్ రోడ్డు, సీసీ డ్రైన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. వెటర్నరీ కళాశాల వైపు మాత్రం జంగిల్ క్లియరెన్స్ పనులు చేస్తున్నారు. క్రాస్ రోడ్స్ హోటల్ ఆక్రమణలు తొలగించాల్సి ఉంది. లేఅవుట్ ప్రకారం హోటల్‌లోని మెట్లు వరకు రహదారి స్థలం ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. అక్కడి వరకు ఖాళీ చేయమని హోటల్ నిర్వాహకులకు చెప్పారు. అయినా వారి నుండి పెద్దగా స్పందన కనిపించలేదు. హోటల్లోని మెట్లు తొలగిస్తే వ్యాపారానికి ఇబ్బంది అవుతుందని, అందుకే వారు ఖాళీ చేయడం లేదని వాదన ఉంది. అధికారులు కూడా వెయిట్ చేస్తున్నారు. హోటల్ ఆక్రమణలను తొలగిస్తేనే సర్వీస్ రోడ్డు పూర్తి చేయడానికి వీలుంటుందని అధికారులు చెప్తున్నారు. ఏడాది లోపు ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఎన్ హెచ్ అధికారులు , కాంట్రాక్ట్ సంస్థ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నారు. కేసరపల్లి నుంచి విమానాశ్రయం వరకు జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలతో పాటు వీవీఐపీల రాకపోకల సమయంలో

రోడ్డు పనులు జరుగుతున్న దృశ్యం

ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి . ఈ సమస్యలను అధిగమించేందుకు ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిపై నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా సానుకూలంగా స్పందించింది. వెంటనే ఫ్లై ఓవర్ నిర్మాణం కోసం సర్వే నిర్వహించడంతో పాటు ప్రతి పాదనలు సిద్ధం చేసి టెండర్ ప్రక్రియను పూర్తి చేసింది . గ్రామంలో పొట్టూరి దాబా సెంటర్ నుంచి ప్రారంభమయ్యే ఈ ఫ్లై ఓవర్ విమానాశ్రయం మెయిన్ గేట్ దాటిన తర్వాత లెప్రసీ కాలనీ రోడ్డు వద్ద ముగుస్తుంది. దీనికోసం ఎలాంటి భూసేకరణ ఎయిర్‌పోర్టు వద్ద జరుగుతున్న సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు ప్రక్రియ లేకుండా ఎన్ హెచ్ కి చెందిన స్థలంలోనే పైవంతెన , సర్వీస్ రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఈ ప్రాజెక్టుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కూడా ఆమోదం తెలపడంతో వంతెన నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయి. కొత్త గేటుకు అనుసంధానంగా విమానాశ్రయంలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రే టెడ్ టెర్మినల్‌కు వాహనాల రాకపోకల కోసం కొత్త రహదారిని నిర్మాణం చేస్తున్నారు. ఈ నూతన రహదారిపై మెయిన్ గేటును గతంలో జాతీయ రహదారి పక్కన ఉన్న ఏఎంసీ చెక్‌పోస్టు ప్రాంతంలో ఎయిర్‌పోర్టు గోడ వద్ద నిర్మాణం చేయాలి. ఈ మెయిన్ గేట్‌కు అనుసంధానంగా ఫ్లై ఓవర్ నిర్మాణం జరుగుతోంది. దీనివల్ల విజయవాడ వైపు నుంచి ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనాలు కేసరపల్లి నుంచి ఫ్లై ఓవర్ కింద మార్గంలో లోపలికి వెళ్తాయి. ఏలూరు వైపు నుం చి ఎయిర్‌పోర్ట్కు వచ్చే వాహనాలు సర్వీస్ రోడ్డు నుం చి లోపలికి వెళ్తాయి . మిగిలిన వాహనాలు ఫ్లై ఓవర్ పైనుంచి వెళ్లడం వల్ల ట్రాఫిక్ సమస్యకు చెక్ పడనుంది. అంతే కాకుండా వీవీఐపీల రాకపోకల సమయం లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ సులభతరం అవుతుందని జాతీయ రహదారి విభాగం అధికారులు చెబుతున్నారు.

ఆంజనేయస్వామి గుడి వద్ద అండర్ పాస్ ఇవ్వాలి

గన్నవరం నుంచి కేసరపల్లి గ్రామంలోకి వెళ్లడానికి ఆంజనేయ స్వామి గుడి వద్ద పాత రోడ్డు ఉండేది. ఫ్లైఓవర్ నిర్మాణంలో అది పోయింది. ఇప్పుడు గ్రామం నుంచి బయటకు రావాలంటే చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : సింహాద్రి

ప్రజాశక్తి-చల్లపల్లి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మండల పరిధిలోని పురిటిగడ్డ పంచాయతీ శివారు నిమ్మగడ్డలో శుక్రవారం ఇంటింటికి కుళాయి పథకానికి శంకుస్థాపన చేశారు. అవనిగడ్డ నియోజకవర్గంలో జీవన్ మిషన్ నిధులు రూ.14 కోట్లతో ఇంటింటికీ కులాయి కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు నిమ్మగడ్డలో జల జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.32.10 లక్షలతో ఇంటింటికి కుళాయి పనులకు గ్రామ దేవత తుమ్మలమ్మ అమ్మవారి దేవాలయం సమీపంలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ.కార్యక్రమంలో జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షులు వేమూరి గోవర్ధనరావు, సర్పంచులు మాతంగి రమ్య, వల్లూరు ఉమా, ఎంపీటీసీలు జంపాన అంకమ్మ, డొక్కు దేవేంద్రరావు, మాజీ సర్పంచు పరుచూరి వెంకటేశ్వరరావు, గ్రామ ప్రముఖులు మాతంగి దుర్గారావు, పార్టీ నాయకులు బొందలపాటి లక్ష్మి, గొరిపర్తి రమేష్, మోతుకూరి కొండలు, మాలెంపాటి వెంకటేశ్వరరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ భోగాది జగత్, పంచాయతీ ఈఓ పి.రాంబాబు, వీఆర్వో పరిశే కిరణ్ పాల్గొన్నారు.

రైతులకు నిరంతర సేవలే లక్ష్యం

వెంగమాంబ ఫెర్టిలైజర్స్ అధినేత కొణతం శ్రీనివాస్

ప్రజాశక్తి-పమిడిముక్కల

నిరంతరం రైతులకు అందుబాటులో వారికి అవసరమైన, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను అతి తక్కువ ధరలకు అందిస్తున్నామని వెంగమాంబ ఫెర్టిలైజర్స్ అధినేత కొణతం శ్రీనివాస్ చెప్పారు. పమిడిముక్కల మండలంలోని వీరంకిలాకులో శుక్రవారం ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు కేవలం వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. వారంతా ఆరుకాలం శ్రమించి పంటలు పండిస్తున్నారన్నారు. పంట చేతికి వచ్చిన సమయంలో మార్కెట్లో

గిట్టుబాటు ధరలు లభిస్తేనే వారికి మేలు జరుగుతుందన్నారు. లేనిపక్షంలో నష్టపోవాల్సివస్తుందన్నారు. కేంద్రప్రభుత్వం వ్యవసాయంపై జీఎస్‌టి విధించటం సరికాదన్నారు. ఫలితంగా ఎరువులు, పురుగుమందులు, విత్తనాల ధరలు పెరుగుతున్నాయన్నారు. తద్వారా ఆ భారాన్ని రైతాంగం భరించాల్సివస్తోందన్నారు. కేంద్రప్రభుత్వం వ్యవసాయ రంగం, అనుబంధ ఉత్పత్తులు, పనిముట్లపై విధించిన జీఎస్‌టిని తొలగిస్తే రైతులకు కొంత మేలు జరుగుతుందన్నారు.

కార్పొరేట్ విద్యనందించేందుకు సిఎం కృషి : బాలశౌరి

ప్రజాశక్తి-పెదపారుపూడి

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తూ పేదవారికి అండగా నిలుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎలమరు, వెంట్రప్రగడ, సోమవరప్పాడు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సీసీ రోడ్డు ఎంపీ లాడ్స్ రూ.4 లక్షలతో రోడ్డును ప్రారంభించారు. అనంతరం

రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపి, ఎమ్మెల్యేలు

యలమర్రు గ్రామంలో (మన బడి) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అంచనా విలువ రూ.25 లక్షల నిధులతో ఎ నిర్మించనున్న అదనపు తరగతి గదులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు జరిగిన శంకుస్థాపన చేశారు. వెంట్రుప్రగడ గ్రామంలో జల జీవన మిషన్ ద్వారా రూ.78 లక్షలతో ఇంటింటికీ మంచినీటి కుళాయి పథకంలో భాగంగా లో ఏర్పాటు చేస్తున్న వాటర్ పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తూ పేదవారికి అండగా నిలుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగంం సురేష్, గోళ్ళ సోమేశ్వరరావు, పామర్రు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్, తుమ్మల కోటేశ్వరరావు, వైసిపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్యామ్ కిషోర్ సహాయం

మోపిదేవి : మండల పరిధిలోని చిరువోలు లంక గ్రామంలో ఇటీవల జామకాయలు అమ్ముకుంటూ జీవనం సాగించే విశ్వనాథపల్లి కోటేశ్వరరావు ప్రమాదవశాత్తు మరణించాడు. అతని ఇద్దరి పిల్లలు చిన్న పిల్లలు కావడంతో వారికి గురువారం అవనిగడ్డ శ్రీ రామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు రూ.5000 ఆర్థిక సహాయంగా అందజేశారు. ఉపాధ్యాయులు అదపా గురవయ్య రూ.2000 ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పోస్ట్మాస్టర్ నడకుదుటి బాలాజీ, పోస్ట్ మాన్ చింతా గోవిందరాజులు, కోసూరు వారి పాలెం మాజీ సర్పంచ్ కోసూరు రామాంజనేయులు, విశ్వనాథపల్లి వేణు, మతుని కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న శ్యామ్‌కిశోర్‌నాయుడు

రాష్ట్రాన్ని దివాళా తీయించిన జగన్ : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాక్షస పాలనతో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధోగతి పాలు చేశారని తెలుగు మహిళలు మండిపడ్డారు. తెలుగు మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం నాయకులు తలసిల స్వర్ణలత ఆధ్వర్యంలో మహిళలు ఇంటింటికి తిరిగి రాష్ట్రంలో జరుగుతున్న పాలన గురించి, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అణిచివేతల గురించి వివరించారు. గ్రామాల్లో రేషన్ బియ్యం ఒక్కటే ఇస్తున్నారని ఉచిత బియ్యం ఏమయ్యాయో తెలియడం లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. నియంత్రణకు రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవటం లేదన్నారు. డ్వాక్రా మహిళల అభయహస్తం డబ్బులు రూ.2000 కోట్లు దారిమళ్లించారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో వేసిన రోడ్లు తప్ప చారెడు మట్టి కూడా పోయలేదన్నారు. ఇప్పటికైనా అధికారంలోకి రాకముందు చెప్పిన మాటలు నెరవేర్చే విధంగా ప్రభుత్వం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బండే కనకదుర్గ, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర, టిడిపి యుఎన్ఎస్ మహిళ వింగ్ కృష్ణప్రియ, నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు మాదివాడ తులసీదేవి, అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు ఇదేమి కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని శుక్రవారం మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ప్రారంభించారు.

మాట్లాడుతున్న మండలి బుద్ధప్రసాద్

ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి ఇదేం కర్మ అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్,తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర, తెలుగు మహిళ మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత, అవనిగడ్డ నియోజకవర్గం అధ్యక్షురాలు బం డే కనకదుర్గ , ఎన్ఆర్ఐ విభాగం నాయకులు కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ నూతన కార్యవర్గం

ఉయ్యూరు : ఆంధ్రప్రదేశ్ ఎన్‌జిఒ అసోసియేషన్ ఉయ్యూరు తాలూకా యూనిట్ నూతన కార్యవరం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జి.రామకృష్ణ శుక్రవారం ఓప్రకటనలో తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షుడు పివిఎస్ సుబ్బారావు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్లుగా కె.శ్రీనివాసరావు, సీహెచ్ శ్రీనివాసరావు, జి.శ్రీని వాసరావు, సెక్రటరీ బి. వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీలు కె.పోతురాజు, కెబీవీఎస్ ఎమ్ స్వామి, కేకే మోహనరావు, జాయింట్ సెక్రటరీ (ఉమెన్) సీహెచ్ శ్రీదేవి, కోశాధి కారి వై. శ్రీకృష్ణ, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుతెలిపారు. సహాయ ఎన్నికల అధికారి సీహెచ్ మధుసూధనరావు, పరిశీలకులుగా యువీ కష్టారావు వ్యవహరించారు.

కోడిగుడ్లు ఎందుకు పెట్టరు? : ఎంపిపి

బంటుమిల్లి : బంటుమిల్లి మండలంలోని పెద్ద తుమ్మిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చిన్నబాబు శుక్రవారం సందర్శించారు. మధ్యాహ్నం భోజనంలో కోడిగుడ్డు పెట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటివి మళ్లీ పునరావృతమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించారు. ప్రతి స్కూల్ని ఇకనుండి నిరంతరం పర్యవేక్షిస్తానని తెలిపారు. పిల్లలు విద్య విషయంలో ఎలాంటి లోపాలున్నా వారిపై చర్యలు ఉంటా యని హెచ్చరించారు.

భోజనం చేస్తున్న ఎంపిపి వెలివెల చిన్నబాబు

సచివాలయాల్లో జెసి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : రూరల్ మండలం రాయనపాడు, పైడూరుపాడు గ్రామ సచివాలయాలను శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఎస్. నుపూర్ అజయ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా సచివాలయ ఉద్యోగులను ఉద్దేశించి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు పారదర్శకమైన సేవల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆయా సచివాలయాలలోని అన్ని రకాల రిజిస్ట్రర్లను పరిశీలించారు. తొలుత ఖమ్మం జాతీయ రహదారికి అనుసంధానంగా నిర్మించే గ్రీన్‌ఫీల్డ్ రహదారులకు ప్రతిపాదించిన విజయవాడ రూరల్ మండలం రాయనపాడు, పైడూరుపాడు గ్రామాల స్థలాలను జెసి తనిఖీ చేశారు. ముందుగా ఏర్పాటు చేసిన ఆయా గ్రామాల్లోని స్థలాల కొలతలకు సంబంధించిన హద్దుల ప్లాగ్స్‌ను పరిశీలించి, స్థలాల ప్రాథమిక విలువలను సర్వే అధికారుల నుండి జెసి అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ వెంట విజయవాడ రూరల్ తహాశీల్దార్ శ్రీనివాస్ నాయక్, సర్వేయర్ ఏ రమేష్, విఆర్‌వో సత్యవతి, రమేష్ ఉన్నారు.

నేడు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ : అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జిల్లాస్థాయి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పాల్గొంటారు.

ప్రోగ్రెసివ్ ఫ్రంట్ అభ్యర్థులను గెలిపించండి : ఎఐటియుసి

ప్రజాశక్తి - విజయవాడ : ది విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ బ్యాంకు ఎన్నికల్లో ఏఐటీయూసీ, సిఐటియు, యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన ప్రోగ్రెసివ్ ఫ్రంట్ ప్యానెల్ అభ్యర్థులను గెలిపించాలని ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కె.ఆర్ ఆంజనేయులు, ఏ రంగనాయకులు, జక్కి జేమ్స్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. దాసరి భవన్ ఏఐటీయూసీ ఆఫీసులో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో ఐఎన్‌టియుసి బలపరిచిన మినిస్టర్ ఎంప్లాయిస్ యూనియన్ పానెల్ వారు బ్యాంకులో అనేక అవకతవకలకు పాల్పడ్డారని, అలాగే బ్యాంకులో ఓటర్లుగా ఉన్న కార్మిక ఉపాధ్యాయులకు ఏ విధమైన బెనిఫిట్స్ ఇవ్వలేకపోయారన్నారు. ఆ తర్వాత ప్రోగ్రెసివ్ ఫ్రంట్‌గా ఏర్పడి వారిని ఓడించామని, నాటి నుంచి నేటి వరకు కూడా కార్మికులకు, ఉపాధ్యాయులకు అందరికీ ఆమోదయోగ్యమైన పరిపాలన అందించామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 4న జరిగే ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ ఫ్రంట్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

స్టాఫ్‌నర్స్ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం చిలకలపూడి రైల్వేస్టేషన్ సమీపంలోని మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల స్టాఫ్‌నర్సు ఇంతేటి సుధ శుక్రవారం ఆత్మహత్యాయత్నం చేసుకుంది. విధుల్లో ఉండగా నిద్ర మాత్రలు మింగినట్లు తెలుసుకున్న సిబ్బంది హుటాహుటిన 108 అంబులెన్సులో ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రిన్సిపల్ వేధింపులే ఆత్మహత్యాయత్నానికి కారణమని సుధ సమీప బంధువు ఆరోపిస్తున్నారు.



నాలుగు నెలలుగా సుధ కాంట్రాక్ట్ పద్ధతిన స్టాఫ్‌నర్సుగా పని చేస్తున్నట్లు తెలిసింది. అయితే గతంలో స్టాఫ్‌నర్సుగా పనిచేసిన ఓ మహిళ తిరిగి తన ఉద్యోగంలోకి వస్తున్న నేపథ్యంలో సుధ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని సిబ్బంది అంటున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నాడు-నేడు పనులను పూర్తి చేయండి : కలెక్టర్ ఎస్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : నాడు-నేడు పథకం ద్వారా చేపట్టిన కళాశాలల అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. నాడు-నేడు పథకం కింద కృష్ణలంక అమరజీవి పొట్టి శ్రీరాములు జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను శుక్రవారం విద్యాశాఖ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జూనియర్ కళాశాలలో టాయిలెట్ల మరమ్మతులు, రక్షిత మంచినీటి సరఫరా, ఫర్నిచర్ ఏర్పాటు గ్రీన్‌చెక్‌బోర్డు, భవన మరమ్మతులు ఐరన్, గ్రీల్స్ ఏర్పాటు, పెయింటింగ్, విద్యుత్ పరికరాల వంటి వాటికి రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలో తొమ్మిది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు-నేడు పథకం ద్వారా మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. అనంతరం పాఠ్యాంశాలలోని పలు అంశాలపై విద్యార్థులను ప్రశ్నలనడిగి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట రీజనల్ ఇంటర్ మీడియట్ అధికారి పి.రవికుమార్, డిఇవో సివి రేణుక, డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్, డిఐఇఒ సత్యనారాయణ, సమగ్ర శిక్ష అభియాన్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ పి.గంగరాజు పాల్గొన్నారు.

ఆధార్ అనుసంధానం పూర్తికి సహకరించాలి

ప్రజాశక్తి - విజయవాడ : భారత ఎన్నికల సంఘం అదేశాల మేరకు ఈఏడాది ఆగస్టు 1వ తేదీ నుండి ఓటర్ డేటాకు ఆధార్ అనుసంధాన ప్రక్రియ దేశమంతటా ప్రారంభమైందని ఎటిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు పేర్కొన్నారు. జిల్లాలోని ఏడు అసంబ్లీ నియోజకవర్గాల్లో ఈ ప్రక్రియ జరుగుతోందన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో నవంబర్ 9న ప్రచురించిన మూసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 16,47,571 మంది ఓటర్లు నమోదు కాగా, వీరిలో 11,52,332 ఓటర్ల కార్డులకు ఆధార్ అనుసంధాన ప్రక్రియ పూర్తయిందన్నారు. ఇది 69.86 శాతంగా నమోదైందన్నారు. ఇంకా మిగిలిన 30.14 శాతం ప్రక్రియను ఈనెల 31వ తేదీలోగా పూర్తి చేయాలనే లక్ష్యాన్ని పూర్తిచేయాలన్నారు.

మొదటిపేజీ తరువాయి

వాటర్ ఫిల్టర్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, టీచర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేట్ ప్రీస్కూల్స్‌కి ధీటుగా అంగన్‌వాడీ కేంద్రాలను తీర్చిదిద్ది అత్యాధునిక మౌలిక, బోధనా వసతులను కల్పించినట్లు తెలిపారు. వీటికితోడు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తే మరింత మెరుగైన ప్రమాణాలను అంగన్‌వాడీల్లో అందుబాటులో తీసుకువచ్చే అవకాశం ఉంటుందన్నారు. సురక్షితమైన తాగునీటిని చిన్నారులకు అందించాలనే సంకల్పంతో డీప్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ వాటర్ ఫిల్టర్‌ను అందించడం అభినందనీయమన్నారు. డీప్ ట్రస్ట్ ప్రతినిధి టి.క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఒంగోలు కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థ పర్యావరణ పరిరక్షణ, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి పలు కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రంలోని పలు పాఠశాలలకు వాటర్ ఫిల్టర్ల పంపిణీ చేశామన్నారు. ఈ ఏడాది ఊసాటా, శ్రీ చైతన్య విద్యాసంస్థల సహకారంతో పైలెట్ ప్రాజెక్టు కింద నగరంలోని 10 పాఠశాలలకు 50 లీటర్ల సామర్థం కలిగిన వాటర్ ఫిల్టర్లను పంపిణీ చేశామన్నారు. కలెక్టర్ డిల్లీరావు చేతులు మీదుగా నగరంలోని గుణదల, లంబాడీపేట, భ్రమరాంపురం, మల్లికార్జున పేట, వాంబేకాలనీ, సింగ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాలకు 6 లీటర్ల సామర్థంగల లైఫ్ స్ట్రా వాటర్ ఫిల్టర్‌ను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ జి.ఉమాదేవి, సిడిపివోలు కె.మంగమ్మ, నాగమణి, అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు పాల్గొన్నారు

అక్రమ లేఅవుట్లు

తీసుకుంటోంది. ఇలా కొద్ది రోజుల్లోనే రూ.70 లక్షల వరకు బ్లాక్‌లో వసూలు చేసినట్లు రియల్ వ్యాపార వర్గాలు చర్చించుకుంటున్నాయి. రెండేళ్ల క్రితం విజయవాడకు చెందిన ఓ స్థిరాస్తి సంస్థ కోట్లాది రూపాయలను అక్రమమార్గాల్లో వసూలు చేసి బోర్డు తిప్పేసింది. దీంతో ప్లాట్ల కొనుగోలుదారులు భారీగా నష్టపోయారు.

కాసుల మత్తులో రెవెన్యూ యంత్రాంగం

పెనమలూరు, కంకిపాడు మండలాల్లోని లే అవుట్లు ఏర్పాటు చేస్తున్న కొన్ని సంస్థలు నాళా ఫీజు సైతం చెల్లించడం లేదని తెలిసింది. అవినీతి మత్తులో జోగుతున్న రెవెన్యూ అధికారుల తోడ్పాటుతోనే ఈ అక్రమాలు ఊపందుకున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఇటీవల ఆదాయానికి మించి కోట్లాది రూపాయలు ఆస్తులు కలిగిఉన్నారనే కారణంతో ఇటీవల పెనమలూరు తహశీల్దార్ భద్రునాయక్‌ను ఎసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను అధికారులు సస్పెండ్ చేశారు. కంకిపాడు తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కూడా వేలాది రూపాయలు లంచం తీసుకుంటూ ఎసిబికి దొరికిపోయారు. ఇంత జరిగినా అక్రమ లే అవుట్లను అడ్డుకునేందుకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశమైంది.

విమానాశ్రయంలో విస్తృత భద్రతా ఏర్పాట్లు

మాట్లాడుతూ విమానాశ్రయంలో బ్లూ బుక్ నిబంధనలను అనుసరించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్పీ, జేసీలతో కలిసి పోరంకి మురళి గార్డెన్స్‌లో సివిక్ రిసెప్షన్ కార్యక్రమం ఏర్పాట్లు పరిశీలించారు. ఏలూరు జిల్లా ఎస్‌పి రాహుల్దేవ్ వర్మ, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, ప్రోటోకాల్ డైరెక్టర్ బాలసుబ్రమణ్య రెడ్డి, ఎస్కార్ట్ అధికారి మేరీ ప్రశాంతి, ఎయిర్ పోర్ట్ అధికారులు లక్ష్మీకాంతరెడ్డి, రామారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు, గుంటూరు జిల్లా, పిట్టలవానిపాలెం మండలం మరియు గ్రామం, డోరు నెం.11-36-1 కాపురస్తులు, లేటు కారుమంచి యానాదిరావు గారి కుమారుడు కారుమంచి జితేంద్రనాధ్ జనుష్ గారి వలన సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా:

నా క్లయింటు యొక్క ఆస్తికి సంబంధించిన మంతెనవారిపాలెం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో నెం.471/1997రుగా గల దస్తావేజు రిజిష్టరు అయిన దరిమిలా నా క్లయింటు యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. యిట్టి స్థితిలో పైన ఉదహరించిన నా క్లయింటు యొక్క ఒరిజినల్ దస్తావేజు నెం.471/1997 మరియు ఇతర లింకు డాక్యుమెంట్స్ కాపీలు ది.01-12-2022న అతని యింటివద్ద నుండి న్యాయవాది గారి ఆఫీసుకు వస్తుండగా కాపీలు తీయించుకొనుటకు రామవరప్పాడు సెంటరు వరకు వచ్చు సమయమున నా క్లయింటు తాలూకు దస్తావేజు నెం.471/1997 పోయినది. నా క్లయింటు దస్తావేజు కొరకు ప్రయత్నించిననూ దొరికియుండలేదు. కనుక పై దస్తావేజు ఎవరికైన దొరికిన యెడల యీ క్రింద ఉదహరించిన చిరునామాకు అందజేయగలరు. మరియు పైన ఉదహరించిన దస్తావేజులను ఆసరాగా చేసుకొని ఎట్టి క్రయ విక్రయము, తనాఖా, దఖలు చేసిన యెడల అన్నియూ నా క్లయింటును బైండుచేయజాలవనిన్నీయు, యీ ప్రకటన ద్వారా తెలియజేయటమైనది.

జానపాటి రవి కుమార్,
న్యాయవాది,
ఫ్లాటు నెం.201, పొన్నారి క్లాసిక్,
విజ్ఞాన విహార్ స్కూలు ఎదురుగా,
ఎనికేపాడు, విజయవాడ-521108,
సెల్ నెం.7013572607

వేలం ప్రకటన

మహారాజశ్రీ మైలవరం జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఇ.పి. నెం. 36/14 ఇన్ ఓ.యస్. నెం. 35/2014

బిట్వీన్ :
బింగి వెంకటేశ్వరరావు మరియు ముగ్గురు .... డిహెచ్‌ఆర్స్
మరియు
దాసరి కోటయ్యస్వామి .... జెడిఆర్

కృష్ణాజిల్లా ప్రస్తుతం ఎన్.టి.ఆర్. జిల్లా మైలవరం మండలం, చంద్రాల గ్రామం ఆర్.యస్.నెం. 32/5 రు. దాఖలగా గల 0-26 సెంట్లు నివేశన స్థలము ఆస్తి జె.డి.ఆర్. యొక్క సర్వ సంపూర్ణ స్వాధీన అనుభవ హక్కులతో గల ఈ ఇ.పి. డిక్రీ బాకీ క్రింద చార్జి కాబడి వేలం కావలసియున్న స్థిరాస్తి నివేశన స్థలమునకు హద్దులు : తూర్పు : రాయల రామయ్య మరియు తిరుపతిఆవు గారి స్థలము, దక్షిణం : టి.గన్నవరం రోడ్డు, పడమర : కంభంపాటి విజయలక్ష్మి మరియు అంబటి నాగిరెడ్డి గారి స్థలం, ఉత్తరం : పజ్జూరి స్వామి మరియు కాటూరు సుబ్బారావు గారి స్థలము పైన పేర్కొన్న ఆస్తిని పై తెలిపిన శ్రీ కోర్టువారు ది. 19-12-2022 వ తేదీ ఉదయం 10-30 గం.లకు బహిరంగ వేలము వేయుదురు. కావలసిన వారు పాడుకొనవచ్చును.

డిహెచ్‌ఆర్ విలువ : రూ. 59,710/-
అమీనాల విలువ : రూ.6,00,000/-

ఇట్లు

మైలవరం. **పి.వి.సాంబశివరావు,**
ది.2-12-2022 **డిహెచ్‌ఆర్ తరఫు న్యాయవాది.**

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

నా క్లయింట్, ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, తాడేపల్లి, సీతానగరం, టెంపుల్ స్ట్రీట్, డోర్ నెంబర్, 13- 253, గల కాపురస్తులు సీతేపల్లి కుటుంబయ్య గారి కుమారుడు సీతేపల్లి శ్రీరామచంద్రమూర్తి గారి తరపున యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఉంగుటూరు మండలం, నాగవరప్పాడు గ్రామం నందలి నా భూమికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్ 3080/1998, దస్తావేజు నెంబర్ 2303/1998 మరియు పాస్ బుక్ నెంబర్ 480425 మరియు ఒరిజినల్ టైటిల్ డీడ్స్ ను పొలం సర్వే కొరకు ఒరిజినల్ డాక్యుమెంట్స్ నా యొక్క బ్యాగులో ఉన్నవి. మా ఊరు కి వెళ్లి చూసుకొనగా నా దస్తావేజులు కనబడలేదు. నేను ఎంత వెతికినా డాక్యుమెంట్లు కనబడలేదు. సదరు నా డాక్యుమెంట్లు దొరికిన వారు క్రిందిచిరునామాకు ఏడురోజుల్లోపు తెలియపరచగలరని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

తేదీ 2-12-2022

పిళ్ళా శ్రీనివాస రావు,
న్యాయవాది, విజయవాడ.
ఫోన్ నెంబర్8522966111

ప్రకటన

మహారాజశ్రీ 11వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
గుడివాడ
జి.డబ్యు.ఓ.పి.నెం.8/2022

బిట్వీన్:
దేసు ప్రసన్న లక్ష్మి ....పిటీషనర్
మరియు
సరిపల్లి రఘురామిరెడ్డి ....రెస్పాండెంట్

పిటీషనర్ పై నంబరు గల పిటీషన్‌ను ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిలో ఆమె మైనరు కుమారులకు గల 2/3వంతు వాటాను విక్రయించుటకు అనుమతిని కోరుచూ దాఖలు చేసి యున్నది. సదరు పిటీషన్ పై అభ్యంతరములు తెలుపుటకు కోర్టువారు ది.16-12-2022వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున సదరు పిటీషన్‌పై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరము ఉన్నను పైన తెలిపిన వాయిదా తేదీన ఉదయం 10-30గం॥లకు కోర్టువారి యెదుట స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై తెలుపుకొనవలయును. అట్లు తెలియజేయని యెడల కోర్టువారు సదరు పిటీషన్ పై ఎవ్వరికి ఎట్టి అభ్యంతరములు లేవని భావించి పిటీషనర్ కోరినట్లుగా అనుమతిని మంజూరు చేయుదురని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

<u>షెడ్యూలు</u>

కృష్ణా జిల్లా, పెదపారుపూడి మండలం, పాములపాడు గ్రామములో ఉండియున్న రీసర్వే నెం.126/3లోని య 1.00 మాగాణి భూమికి హద్దులు
తూర్పు:సత్యవరపు గోపాలకృష్ణా రావు వగైరాల భూములు దక్షిణం:మలిరెడ్డి మాణిక్యాల రెడ్డి గారి భూమి పడమర: సరిపల్లి బ్రహ్మారెడ్డి గారి భూమి ఉత్తరం:కొండపల్లి రంగారెడ్డి గారి భూమి

//కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం//

గుడివాడ **యస్.వి.పాండురంగారావు,**
30-11-2022 **అడ్వకేట్, గుడివాడ.**

PRASAD V. POTLURI SIDDHARTHA INSTITUTE OF TECHNOLOGY

KANURU, VIJAYAWADA- 520 007. Ph: 0866-2581699
Affiliated to JNTUK, Kakinada. Accredited by NAAC-Approved by AICTE-Estd.1998
AN ISO 9001:2015 Certified Institution
Sponsors: Siddhartha Academy of General & Technical Education, Vijayawada

ADMISSION NOTIFICATION FOR APICET-2022 SPOT ADMISSIONS AND MBA 'B' CATEGORY SEATS

1st Year MBA Spot Admissions APICET-2022:
Vacancies arised due to not reporting and unfilled seats in MBA I Year will be filled by the college at **10.30 AM on 05.12.2022** in the college premises through 'Spot admission' as per the guidelines issued by APSCHE. Eligible candidates who have not taken admission anywhere so far should appear with all Original Certificates including APICET 2022 Rank card and Hall Ticket.

1st Year MBA 'B' Category Admissions:
Applications are invited from eligible candidates for admission into I MBA under 'B' category for the academic year 2022-2023. Application forms can be downloaded from **www.pvpsiddhartha.ac.in** or obtained from the college office between **10.00 am and 3.00 pm on 05.12.2022** and 06.12.2022. Filled-in application forms along with the required enclosures shall be submitted in the college office in person before **11.00 AM on 07.12.2022** along with a non-refundable amount of Rs.500/- in cash or by DD in favour of the College. The selection and admission will be made as per the prescribed rules. The final merit list will be displayed on the college notice board and website on **07.12.2022.**
Note:1) Tuition fee for MBA Course is Rs. 48,800/-. 2) Processing fee is to be paid as per norms. 3) The admissions made at the institution are provisional and subject to ratification by APSCHE.

Vijayawada, Sd/-
Date: 02-12-2022 **Dr. K.SIVAJI BABU, Principal**

ప్రారంభానికి నోచుకోని హెల్త్ సెంటర్

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

సాధారణ జ్వరాలతో పాటు, కీళ్ల వ్యాధులు, హైబీపీ, సుగర్, థైరాయిడ్ వంటి రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ, మందులను పంపిణీ చేయవలసిన కొత్తగా సొబగులు అద్దుకున్న కొన్ని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల సేవలు ఇంకా ప్రారంభం కాలేదు. కంప్యూటర్లు, టేబుళ్లు,

నిర్మాణం పూర్తయినా ప్రారంభానికి నోచుకోని ఆసుపత్రి ఇదే...

కుర్చీలు, ల్యాబ్ పరికరాలు ఇలా 104 రకాల వస్తువులు అంది సేవలకు సిద్ధంగా ఉన్న చిలకలపూడి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఇంకా మూత వేసి ఉండటంపై స్థానికుల నుండి అసహనం వ్యక్తమౌతుంది. నగరంలోని 11 వార్డులకు వైద్య సేవలు అందించవలసిన హెల్త్ సెంటర్ సొంత భవనం కొత్త సొబగులు దిద్దుకుని కూడా అద్దె భవనంలో కొనసాగటంపై పలు విమర్శలున్నాయి. అంతేకాక నూతనంగా నిర్మాణాలు పూర్తి చేసుకున్న యూపీహెచ్ సీ లు సైతం ప్రారంభాలకు ఇంకా నోచుకోలేదు. ప్రతి యూపీహెచ్ సీలో ఒక డాక్టర్, ఇద్దరు స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మా సిస్టు, డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులు ఉండగా వాటిలో కొన్ని మాత్రమే భర్తీ చేశారు. రెండు జిల్లాల్లో ఇంకా ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టుల భర్తీ కొనసాగుతుందని వైద్య వర్గాలు అంటున్నాయి.

అధునాతన భవనాలు:

నాడు-నేడు కార్యక్రమంలో ఆస్పత్రుల అభివృద్ధికి సిద్ధమైన ప్రభుత్వం భవనాలు అందుబాటులో ఉన్న చోట్ల మౌలిక సౌకర్యాలు పెంపొందించేలా ఒక్కో యూపీ హెచ్సీకి రూ 10 లక్షల చొప్పున మంజూరు చేసింది. కొత్తగా ఏర్పాటు చేసిన వాటితో పాటు, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వాటికి ఒక్కో చోట రూ.80 లక్షలతో అధునాతన భవనాలు నిర్మిస్తోంది. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలలో రూ. 22.40 కోట్లతో 28 చోట్ల చేపట్టిన నూతన భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

పేద వర్గాల ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం:

ప్రజారోగ్య పరిరక్షణకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పట్టణ ప్రాంతాల్లోని పేద వర్గాల ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు అందించాలన్న లక్ష్యాన్ని కొందరు స్థానిక నాయకులు తూట్లు పొడుస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నరేళ్ల కాలంలో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో ఏకంగా 25 చోట్ల కొత్తగా పట్టణ ఆరోగ్య కేంద్రాలు (యూపీహెచ్ సి)లను మంజూరు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన యూపీ హెచ్ సీలకు పక్కాభవన నిర్మాణాలు చేపడుతుండటంతో పాటు, గతంలో ఏర్పాటు చేసిన వాటిలో మౌలిక సౌకర్యాలు పెంపొందించేలా అవసరమైన నిధులు మంజూరు చేశారు. కృష్ణాజిల్లాలో 13 (మచిలీపట్నం-6, గుడివాడ-5, పెడన-1, ఉయ్యూరు-1) వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లు ఉన్నాయి. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 37 యూపీహెచ్సీలు ఉండగా అప్పట్లో టీడీపీ ప్రభుత్వం వీటిని ఓ ప్రైవేటు సంస్థకు అప్పగించింది. ఆ సంస్థకు నిధులు సక్రమంగా మంజూరు చేయకపోవటంతో సేవలు అంతంతమాత్రంగా సాగాయి. ఇదిలా ఉంటే పట్టణ ప్రాంతాల్లోని నిరుపేద వర్గాల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా యూపీహెచ్ సిలను ప్రస్తుత ప్రభుత్వం పటిష్టం చేసినా పూర్తి స్థాయిలో సేవలు అందటంలో లేదన్న వాదనలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ అర్బన్ హెల్త్ సెంటర్లపై దృష్టి సారించి ప్రభుత్వ ఆధ్వర్యంలోనే సొంత భవనాల్లో వీటిని నిర్వహిస్తూ వైద్య సేవలను విస్తృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దాతల సహకారంతో చెన్నకేశవ ఆలయానికి సొబగులు

దేవస్థానం చైర్మన్ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఇఒ విడిది ప్రసాద్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు మండలం కవుతరం గ్రామంలో 1000 సంవత్సరాల పురాతన చరిత్ర కలిగిన శ్రీ చెన్నకేశవ స్వామివారి దేవస్థానం శిథిలావస్థకు చేరుకోవటంతో దాతల సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టామని ఆ దేవస్థానం చైర్మన్ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విడిది ప్రసాద్ తెలిపారు. దాతల సహకారంతో నూతన సొబగులతో ఆలయాన్ని సుందరవనంగా తీర్చిదిద్దామని తెలిపారు. వివరాలు వారి మాటల్లోనే..క్రీ॥శ॥ 1019 నుండి 1062 మధ్యలో రాజమహేంద్రవరాన్ని పరిపాలించిన రాజా రాజా నరేంద్రుడు రామేశ్వరం తీర్థయాత్రలకు బయలు దేరినప్పుడు మార్గమధ్యంలో ఈ కవుతరం గ్రామంలో గౌతమేశ్వర స్వామిని సేవించదలసి ఇక్కడ విడిది చేశారని చరిత్ర చెబుతోంది. ఆలయానికి యమునకు రాజగోపురం లేకపోవడంతో కానూరి లింగమూర్తి పలు గ్రామాలు తిరిగి విరాళాలు సేకరించి 1901లో ఆలయ రాజగోపురం, ప్రాకారాలు నిర్మాణం ప్రారంభించి 1903లో పూర్తి చేశారు ఆనాటి

నూతన సొబగులు దిద్దుకున్న చెన్నకేశవస్వామి ఆలయం

కాలంలో ధూప,దీప, నైవేద్యాలకు గాను గురజ కేంద్రంగా పరిపాలించిన వెలమరాజులు 22 ఎకరాల భూమిని ఈ దేవస్థానానికి సమర్పించారు. కాలక్రమేనా ముఖ మండపం శిథిలం కాగా 2006లో వడ్లమూడి రామ్మోహన్ సుమారు రూ.4 లక్షలతో పునర్నిర్మించారు. 2019లో అర్చక కోటర్స్ ను వడ్లమూడి నాగమోహన్, తూము చలమయ్య తదితరులు విరాళంతో పునర్నిర్మించారు. 2020లో దేవస్థానం ఉద్యానవనం, కళ్యాణం జరిపే ప్రదేశం సుమారు ఎకరం చుట్టూ గోడలు శిథిలం కావడంతో వడ్లమూడి నాగమోహన్ సహకారంతో తిరిగి నిర్మించారు. ప్రస్తుతం ఆగమ శాస్త్ర నిపుణుల సూచనల మేరకు దేవస్థానంలో గోపాలకృష్ణ విగ్రహాన్ని కానూరు జగన్మోహనరావు సహకారంతో స్థాపించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం ఉత్తర ద్వారా నిర్మాణం, రాజగోపురం మరమ్మత్తులు, గోపాలకృష్ణ విగ్రహ స్థాపన, వాహన శాల నిర్మాణం, గర్భగుడి అభివృద్ధి పనులు, రంగులు, విద్యుద్దీపాలంకరణ రణ పూర్తి కావడంతో శనివారం వేద పండితుల సూచనల మేరకు విశ్వేక్షణ పూజ, పుణ్య హవచన, మండపారాధన, పంచామృత అభిషేకం, శాంతి హోమం, నీరాజనం మంత్రపుష్పం కార్యక్రమాలు జరుగుతాయని దేవస్థానం చైర్మన్ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విడిది ప్రసాద్ ,దేవస్థాన అభివృద్ధి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. 7000 మందికి సామూహిక అన్న సమారాధన కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

150 మంది రోగులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

అన్నపూర్ణ మల్టీ స్పెషాలిటీ హోమియో క్లినిక్ గుడివాడ వారి సహకారంతో డాక్టర్ శ్రీకృష్ణ యాదవ్, డాక్టర్ పి.శ్రీవిద్య 150 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు హిందూ ధర్మ పీఠం అన్నదాన సంఘం, సేవా సదనం, సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని హనుమాన్ జంక్షన్ సిఐ అల్లు నవీన్ నరసింహమూర్తి ప్రారంభించారు. ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోట సురేష్ మాట్లాడారు. జనవరి ఆరోతేదీన మరోసారి ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తామన్నారు. తమ సమితి ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు.

వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న సిఐ అల్లు నవీన్

అనాథలు, బాధితులు, ఆపన్నులను ఆదుకోవటమే లక్ష్యంగా నిరంతరం కృషిచేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ ఎస్ఐ తోట సూర్య శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి సక్సేన రాజు, హౌసింగ్ ఏఈ రాజు, ప్రముఖ ప్రాక్టీకేయులు చలమలశెట్టి శ్రీనివాసరావు, హిందూ ధర్మ పీఠం అధికార ప్రతినిధి పొట్లూరి శ్రీ సత్య ఫణీంద్ర, ప్రచార సమితి సభ్యులు కోట సునీత, తిరువీధి పండు, తిరుమల శెట్టి రవి, కాలి కిరణ్ బాబు, కోట చైతన్య, దారావత్తు రాజగోపాల్, నూకల శ్రీకాంత్, కాంపాటి ప్రసాద్, ఫార లీగల్ వాలంటీర్ నరహరశెట్టి బాబూరావు, విశ్రాంత ప్రయోగశాల సహాయక ఉపాధ్యాయులు కళ్లేపల్లి నారాయణరావు, మట్ట ప్రసాద్, ఆకుల రాము, కన్నమ్మ, చిన్నారి, కోట ఆమని, జంపన మంజు, తిరువీధి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవలోనే నిరంతరం ఉంటా : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ వెల్లడించారు. ఉంగుటూరు మండలం ఇందుపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన గడపగడపకూ మన అసాధ్యమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అవ్వాలని ఆయన కోరిక నెరవేరబోదన్నారు. నిజం చెప్పాలంటే ఆయన కొడుకు లోకేష్ కూడా గెలవబోడన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ, కొత్త పథకాలతో ముందుకు వెళ్తున్న జగన్ మరోసారి గెలవడం ఖాయమన్నారు. గన్నవరం నియోజకవర్గంలో తన గెలుపుకు ఎదురు లేదన్నారు.

సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్

ప్రభుత్వంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ తక్షణమే స్పందించి పరిష్కరించే విధంగా, ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు చేరవ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, వీధిలైట్లు వంటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులు ఆదేశించారు. ఏదైనా మేజర్ సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ పథకాల పంపిణీ విషయంలో రాజకీయాలు చూడొద్దన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు ఎన్ని ఎత్తులు వేసినా గెలవడం టిడిపి నాయకులు మట్టి విషయంలో, సంకల్ప సిద్ధి విషయంలో చేస్తున్న అసత్య ఆరోపణలను ప్రజలు నమ్మబోరన్నారు. తనకున్న దాంట్లో పేదలకు సాయం చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలను అందరికీ అందిస్తున్నామన్నారు. అందుకే తనకు ప్రజాదరణ నిండుగా ఉంటోందని వివరించారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఆర్థిక చేయూత అందించారు. చిరు వ్యాపారాలు చేసుకునే వారికి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరోజినీ, ఎంపీడీవో శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శి నరా ప్రసాద్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వెంటనే మౌలిక వసతులు కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి-ఉంగుటూరు

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైఎస్సార్ జగనన్నకాలనీల్లో ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం ఉంగుటూరు మండల కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగనన్న కాలనీల్లో ఎక్కడా మెరక తోలలేదనీ, గత్యంతరం లేనిపరిస్థితుల్లో లబ్ధిదారులు గోతుల్లోనే ఇళ్లు నిర్మించుకోవాల్సివస్తోందన్నారు. దీనివల్ల ఇళ్లు నిర్మించుకోవడం లబ్ధిదారులకు చాలా కష్టంగా మారిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మెరకతోలించి రోడ్డు నిర్మాణం చేసి నీటి వసతితో పాటు విద్యుత్ లైన్లు కూడా ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో లబ్ధిదారులతో కలిసి ఎక్కడైతే ఆ సమస్య ఉందో అక్కడ ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

వృకాస గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉంగుటూరు

ఈనెల 8వ తేదీన జంగారెడ్డిగూడెంలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా ఎపి వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు పిల్లి రాజారావు, అజ్మీర వెంకటేశ్వరరావు కోరారు. శుక్రవారం ఉంగుటూరులో పోస్టర్లను వారు విడుదల చేశారు. ఈ మహాసభల్లో ఉపాధి హామీ కూలీలకు ఒక్కో కుటుంబానికి 200 పని దినాలు కల్పించాలని ఒక్కో కూలికి కనీస వేతనం రూ.600 ఇవ్వాలనీ, రెండు పూటలా పని విధానాన్ని రద్దు చేయాలనీ, ఫ్లై స్లిప్పులు ఇవ్వాలనీ, భూమిలేని నిరుపేదలకు కోనేరు రంగారావు సిఫార్సులు మేరకు రెండు ఎకరాలు భూమి పంచాలని డిమాండ్‌చేశారు.

ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రచార రథం ప్రారంభం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

ఆరోగ్యం పరిశుభ్రతపై సమగ్ర అవగాహన కోసం వరల్డ్ విజన్ గొల్లపూడి ఐకెపి ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని ఇబ్రహీంపట్నంలో ఎన్‌టిటిపియస్ పాతగేటువద్ద మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ఆరోగ్యదాయకమైన జీవితానికి పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరి జీవితంలో పరిశుభ్రత భాగం కావాలని తద్వారా మెరుగైన ఆరోగ్యంతో పదికాలాల పాటు సంతోషంగా జీవిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా సేవలు అందిస్తున్న వరల్డ్‌విజన్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులను అభినందించారు. సామాజిక స్పృహతో కూడిన కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయడం అవశ్యమన్నారు. ప్రజల ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రత పారిశుద్ధ్య నిర్వహణ పైనే ఆధారపడి ఉంటుందన్నారు. రోజు తీసుకునే ఆహారంలో ఫైబర్ ముడి ధాన్యాలు కూరగాయలు పండ్లు ఉండే విధంగా చూసుకో వాలన్నారు. ఎన్నో కొత్త రకాల వైరస్‌లు నేటి ప్రపంచంలో మానవాళికి సవాళ్ళ విసురుతున్న నేపథ్యంలో రోగనిరోధక శక్తిని మరింత పెంపొందించుకోవడానికి తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపాలిటీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రచార రథం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్

రాష్ట్రస్థాయి జట్టుకు సత్యాలపాడు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - గంపలగూడెం : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లాస్థాయి ఆటల పోటీలలో ఇటీవల గంపలగూడెం మండలం జిల్లా సత్యాల పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచినట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు గుర్రం గోపాలరావు తెలిపారు. సాఫ్ట్బాల్, బేస్బాల్ లో రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైనట్లు వివరించారు. సాఫ్ట్ బాల్ అండర్ 17 విభాగంలో గోపీచంద్, దీపిక, ఎంపిక కాగా, అండర్ 14 విభాగంలో వెంకట ధనుష్, ఎంపికైనట్లు తెలిపారు. అదేవిధంగా అండర్ 17 విభాగంలో జి భాగ్యశ్రీ ఎంపికైనట్లు వివరించారు. ఈ విషయమై శుక్రవారం నాడు హెచ్ఎం శేషం రాజు, వ్యాయామ ఉపాధ్యాయులు గుర్రం గోపాల రావు, విద్యార్థులను స్థానిక సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి అభినందించారు

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కు సెలెక్ట్ అయిన పట్టణంలోని 2 వ వార్డ్ కు చెందిన పుప్పాల మోహన్ సాయి ని శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శుక్రవారం అభినందించి సత్కరించారు . ఈ సందర్భంగా పుప్పాల మోహన్ సాయి మాట్లాడుతూ మొన్న జరిగిన సౌత్ జోన్ నేషనల్స్ లో రన్నింగ్ విభాగానికి సంబంధించి గోల్డ్ మెడల్ వచ్చిందని , జూనియర్ నేషనల్స్ లో ఆరవ స్థానంలో నిలిచానని , డిస్ట్రిక్ జూనియర్స్ అథ్లెటిక్స్ లో రన్నింగ్ విభాగంలో మొదటి స్థానంలో ఉన్నానని తెలిపారు. ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఎంతో సహకరించి, ఆర్థిక సహాయం అందజేసి ప్రోత్సహించారని క్రీడాకారుడు మోహన్ సాయి తెలిపారు.

విజేతలకు ఉదయభాను అభినందనలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లాస్థాయిలో జరిగిన ఆటల పోటీలలో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, షటిల్ తదితర క్రీడలో స్త్రీలు, పురుషుల విభాగంలో గెలుపొందిన క్రీడాకారులను శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను తన స్వగృహంలో అభినందించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగనన్న క్రీడా సంబరాలలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గ క్రీడాకారులు జిల్లాస్థాయిలో జరిగే క్రీడల్లో స్త్రీలు పాల్గొని విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. జోనల్ స్థాయిలో కూడా పాల్గొని విజయం సాధించి మన జగ్గయ్యపేట నియోజకవర్గానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలోకోచ్ లు శ్రీనివాసరావు, గంటా వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గెలుపొందిన క్రీడాకారులను అభినందిస్తున్న ఉదయభాను

గుంటుపల్లిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్కుషాపు కార్మికులకు శుక్రవారం సబ్ డివిజనల్ రైల్వే హస్పటల్ వైద్యాధికారిణి డాక్టర్ బి సుమలత ఆధ్వర్యంలో భవానీపురం ఆంధ్రా ఆసుపత్రి సౌజ న్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 70 మంది కార్మికులకు వై ద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ పికె ప్రసన్న కుమార్ పల్మనాలజిస్టు డాక్టర్ ఎమ్ రవీంద్రనాద్ కార్మికులకు ఊపిరితిత్తులు ఉదర సంబంధిత వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. వాటి నివారణ చర్యలు పౌష్టిక ఆహారం గురించి వివరించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా సిడబ్ల్యు ఎమ్ వర్కుషాపు ఎస్ శ్రీనివాస్ ఇతర ఆఫీసర్లు హజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాయనపాడు రైల్వే ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రసన్న లక్ష్మీ ఇతర రైల్వే ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఫార్మసీ రంగంలో రీ పర్పస్ ఆఫ్ డ్రగ్స్ విధానం ఎంతో మేలు

● పుల్లారెడ్డి కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ బి వీరేష్

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

ఫార్మసీ రంగంలో రీపర్పస్ ఆఫ్ డ్రగ్స్ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పుల్లారెడ్డి ఫార్మసీ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ బి వీరేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక నిమ్రా విద్యాసంస్థలలో రీ పర్పస్ ఆఫ్ డ్రగ్స్ అనే అంశంపై జాతీయ వెబినార్ నిర్వహించారు. ఈ వెబినార్ వీరేష్ మాట్లాడుతూ పాత మందులను ఉపయోగించి నూతన ఉపయోగాలను పొందటమే రీ పర్పసింగ్ఆఫ్ డ్రగ్స్ విధానమని పేర్కొన్నారు. గతంలో ఒక సమస్యకు ఒకే మందును ఉపయోగించే వారు కానీ నేడు ఆధునిక వైద్య విధానంలో పాత డ్రగ్ నే ఇతర ఆరోగ్య సమస్యలకు కూడా ఉపయోగించే విధంగావైద్యశాస్త్రం అభివృద్ధి చెందిందని తెలియజేశారు.గతంలో ఆస్ప్రిన్ మందును కేవలం తలనొప్పికి మాత్రమే ఉపయోగించే వారిని నేడు అదే మందును హృద్రోగ సమస్యలకు అంటే రక్తం పల్చబడడానికి ఉపయోగిస్తున్నారని తెలియజేశారు. ఈ నూతన విధానం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉపయోగాలు కల్పించవచ్చునన్నారు. ఫార్మసీ రంగంలో ఇదొక నూతన అధ్యాయనమని అన్నారు. ఈ వెబినార్‌లో సుమారుగా 150 మంది దేశ నలుమూలల నుండి పాల్గొన్నారని వెబినార్ అధ్యక్షులు నిమ్రా విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ తమ్మినైన నారాయణమూర్తి తెలిపారు. ఈ వెబినార్‌కు నిమ్రా ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్ధన్ కన్వీనర్‌గా నిమ్రా నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి నాగుల్ మీరాలు కో ఆర్డినేటర్లుగా వ్యవహరించారు.

టెన్త్ మెటీరియల్ విడుదల

ప్రజాశక్తి -తిరువూరు : యూటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రచురించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్‌ను స్థానిక యూటీఎఫ్ భవన్ లో నాయకులు, కార్యకర్తలు శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు మచ్చా శ్రీనివాస్ మాట్లాడుతూ యూటిఎఫ్ రాష్ట్ర శాఖ 10వ తరగతి విద్యార్థులకు అతితక్కు వ ధరలో, సుల భంగా అర్థమయ్యేలా స్టడీ మెటీరియల్ ను ప్రచురించిందని, ఈఅవకాశాన్ని విద్యార్థులు ఉపయో గించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకా ర్యక్రమంలో సహాధ్యక్షురాలు డి.అపర్ణ, కార్యవర్గ సభ్యురాలు ఇవి.భరత కుమారి, మండల అధ్యక్ష, ప్రధానకార్యద ర్శులు రాయల వినయ్ కుమార్, ఎస్. వెంకటేశ్వర్లు, నాయకులు ఎం.రాంబాబు, ఎం.సుధాకర్, పి.వెంకటస్వామి, ఎస్ కె బాజీ, పి.వి.శరత్, ఎం.రామకృష్ణ, రమేష్, ఎం.కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

మెటీరియల్ విడుదల చేస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి పోటీలకు గుంటుపల్లి విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుంటుపల్లి విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని యం సంధ్యారాణి తెలిపారు. గత నెలలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్‌గేమ్స్ అండర్ - 17 విభాగంలో కబడ్డీ బాలికలలో బి కవిత(10వతరగతి) అండర్-14 విభాగంలో సౌజన్య (7వ తరగతి) త్రోబాల్ అండర్ -14లో ఆర్ హేమశ్రీ(8వ తరగతి)వాలీబాల్ అండర్ - 14లో యమ్ అభిలాష్ (7వ తరగతి)లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని తెలియజే శారు. ఈ సందర్భంగా విద్యార్థులను క్రీడా ఉపాధ్యాయురాలు బి నాగమణిని అభినందించారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-చందర్లపాడు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణాజిల్లా అండర్-17 అథ్లెటిక్స్ పోటీలు గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో జరిగాయి. ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండపేట నుండి అండర్-17 ట్రిపుల్ జంప్ కు ఆదిపూడి అరుణ కుమారి (9వ తరగతి) మొదటి స్థానం సాధించి ఉమ్మడి కృష్ణాజిల్లా తరఫున రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఇదే విభాగంలో అరుణకుమారి లాంగ్ జంప్ రెండో స్థానం పొందింది. అదేవిధంగా అండర్-17 100 మీటర్ల పరుగు పందెంలో నేలపాటి కావ్య (10వతరగతి) రెండవ స్థానం సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారాం, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ సనకా రామారావు, పాఠశాల సిబ్బంది విద్యార్థినీలను అభినందించారు.

బంగారు పతక విజేతకు అభినందనలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

నేపాల్‌లో జరిగిన ఇంటర్నేషనల్ స్విమ్మింగ్ పోటీల్లో మండలంలోని ముక్యాల గ్రామానికి చెందిన యంగ్రాతి రామారావు బ్యాక్ స్ట్రోక్ 100 మీటర్స్ లో గోల్డ్ మెడల్, ఫ్రీ స్టైల్ 200 మీటర్స్ లో గోల్డ్ మెడల్ సాధిం చారు. ఈ సందర్భంగా రామారావును నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరామ్ ధనుంజయ ప్రత్యేకంగా అభినం దించారు. భవిష్యత్తులో కూడా రామారావుకు తన ద్వారా ఏటువంటి సహాయం కావాలన్నా చేస్తానని హామీ ఇచ్చారు.

విజేతను అభినందిస్తున్న శ్రీరామ ధనంజయ

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు ఏలాంటి మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.